జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

కృష్ణ | శనివారం 19 సెప్టెంబర్ 2026 | సంపుటి : 01 | సంచిక :246 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,
శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద
Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## డిజిటల్ వ్యవసాయంలో దేశానికే దిక్సూచిగా ఏపీ



- 52.08 లక్షల మంది రైతులకు ఫార్మర్ ఐడీలు
- 80 శాతం రాయితీపై కంటింజెన్సీ విత్తనాలకు రూ.200 కోట్లు
- పంటల బీమాకు 44 లక్షల దరఖాస్తులు.. రూ.16 వేల కోట్ల బీమా రక్షణ
- సౌత్ స్టేట్స్ వ్యవసాయ మంత్రుల సదస్సులో మంత్రి అచ్చెన్నాయుడు

**హైదరాబాద్**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సాంకేతికతను రైతుకు చేరువ చేస్తూ, సాగు వ్యయాన్ని తగ్గించి, రైతుల ఆదాయాన్ని పెంచే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో వినూత్న సంస్కరణలు అమలు చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఎల్‌నినో కారణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదురవుతున్నప్పటికీ రైతులకు అండగా నిలుస్తూ డిజిటల్ వ్యవసాయం, పప్పుధాన్యాల స్వయం సమృద్ధి, ఎరువుల పారదర్శక పంపిణీ, పంటల బీమా, మార్కెటింగ్ రంగాల్లో రాష్ట్రాన్ని ముందంజలో నిలుపుతున్నామన్నారు. హైదారాబాద్ లో - మిగతా3లో



## జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర ముఠా గుట్టురట్టు

- లష్కరే తోయిబా ఉగ్రవాదులకు సహకరించిన ముగ్గురు నిందితులు అరెస్ట్
- లష్కరే తోయిబా ఉగ్రవాదులకు ఆశ్రయం, సహాయం అందించిన నిందితులు
- వారిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్న అధికారులు

## పోర్టు ఆధారిత అభివృద్ధిపై
# ప్రత్యేక దృష్టి

- ఒకేసారి 28 ప్రాజెక్టులు.. 20,000 ఉద్యోగాలు
- రూ.22,177 కోట్ల విలువైన 28 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం
- ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 19,739 మందికి కొత్తగా ఉపాధి అవకాశాలు
- ఏపీని హార్డ్‌వేర్, పోర్టు ఆధారిత పారిశ్రామిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం



**అమరావతి**
ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన 21వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ.22,177.84 కోట్ల విలువైన 28 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో కొత్తగా 19,739 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. ఇంధన, ఐటీ, ఆహార శుద్ధి, తయారీ, పర్యాటక రంగాలకు చెందిన ఈ ప్రతిపాదనలతో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు రెండు ప్రధాన లక్ష్యాలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రాన్ని దేశంలోనే కీలకమైన హార్డ్‌వేర్ తయారీ కేంద్రంగా (హబ్) - మిగతా3లో

## ప్రతిభా కేంద్రాలుగా ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు

- ఏఐ స్కిల్స్ తప్పనిసరి
- నిమ్మకూరులో ఐఐటీ-జేఈఈ/నీట్ అకాడమీ ఏర్పాటుకు ఆమోదం
- 10 రెసిడెన్షియల్ స్కూళ్లను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లుగా అభివృద్ధి చేయాలని నిర్ణయం
- విద్యార్థులకు ఏఐ స్కిల్స్‌తో పాటు కంప్యూటర్ ల్యాబ్స్ తప్పనిసరి
- సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం



## నందిగ్రామ్ ఉపఎన్నికల్లో 'దీదీ'కి షాక్

- బరిలో నుంచి తప్పుకున్న అభ్యర్థి
- కాంగ్రెస్‌కు మద్దతు
- బంగాల్ రాజకీయాల్లో ఊహించని పరిణామం
- నందిగ్రామ్ అసెంబ్లీ ఉపఎన్నిక బరిలో నుంచి తప్పుకున్న మమతా వర్గం అభ్యర్థి
- నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడానికి ఒక్క రోజు ముందు నామినేషన్ ఉపసంహరణ





## మోదీకి యూఏఈ అధ్యక్షుడు ఫోన్

- బర్త్‌డే విషెస్ చెప్పి పశ్చిమాసియా పరిణామాలపై చర్చ!
- ప్రధాని నరేంద్ర మోదీ 76వ పుట్టిన రోజు సందర్భంగా ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపిన యూఏఈ అధ్యక్షుడు
- పశ్చిమాసియా పరిణామాలు సహా ఇతర అంశాలపై ఇరువురు నేతల చర్చ



## ఓటు చోరీ.. అధికారం చోరీ.. ఇప్పుడు పార్టీ చోరీ

- ఈసీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు
- టీఎంసీ పార్టీ గుర్తును వాడొద్దని మమతా బెనర్జీ వర్గాన్ని ఆదేశించిన ఈసీ
- తీవ్రంగా ఖండించిన రాహుల్ గాంధీ
- "మొదట శివసేన, ఆ తర్వాత ఎన్‌సీపీ, ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్.




## నీట్ సంస్కరణలపై నెలాఖరుకల్లా తొలి మధ్యంతర నివేదిక

- సుప్రీంకోర్టుకు చెప్పిన కేంద్రం
- ఇస్రో మాజీ చైర్మన్ కె.రాధాకృష్ణన్ నేతృత్వంలోని గత కమిటీ సభ్యులతోనూ నిలేకని ప్యానెల్ విస్తృతంగా చర్చలు జరిపిందని వెల్లడి

## అమరావతిలో మాస్ ట్రాన్స్‌పోర్టేషన్, అసెంబ్లీపై
# స్పైయర్ టవర్

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సీఆర్డీఏ 66వ అథారిటీ సమావేశం
- అసెంబ్లీ భవనంపై రూ.661 కోట్లతో స్పైయర్ టవర్ నిర్మాణానికి ఆమోదం
- రాజధాని గ్రామాల్లో మౌలిక వసతులకు రూ.1548 కోట్ల టెండర్లకు గ్రీన్ సిగ్నల్
- విజయవాడ-గుంటూరును కలుపుతూ మాస్ ట్రాన్స్‌పోర్ట్ వ్యవస్థకు ప్రణాళికలు
- ఎకరం లోపు రైతులకు కూడా యాన్యుటీ చెల్లింపునకు సమావేశం అంగీకారం



**అమరావతి**
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో కీలక ముందడుగు పడింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన 66వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో పలు కీలక ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేశారు. రాజధాని నగరానికి మకుటాయమానంగా నిలిచేలా అసెంబ్లీ భవనంపై 250 మీటర్ల ఎత్తైన స్పైయర్ టవర్ నిర్మాణానికి అథారిటీ ఆమోదం తెలిపింది. స్పైయర్ టవర్, లిఫ్టుల నిర్మాణం కోసం రూ.661 కోట్ల వ్యయానికి సమావేశం అంగీకారం తెలిపింది. ప్రజాస్వామ్యానికి దేవాలయమైన అసెంబ్లీ భవనంపై నిర్మించే ఈ స్పైయర్, ప్రజలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా, ఓ వ్యూ పాయింట్‌తో సహా నిర్మించాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లోని ల్యాండ్ పూలింగ్ స్కీమ్ (ఎల్పీఎస్) జోన్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి - మిగతా3లో



## పాక్ ఎప్పుడూ వంకర మాటలే మాట్లాడుతుంది

- ఇస్లామాబాద్ చేసిన ఆరోపణలను ఖండించిన భారత్
- పాక్ నౌక ప్రమాదకర రీతిలో దూసుకురావడం వల్లే ప్రమాదం జరిగిందన్న విదేశాంగ శాఖ
- 1991 ద్వైపాక్షిక ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘించిందని వ్యాఖ్య

# శ్రీనివాసరావు మృతి పార్టీకి తీరని లోటు

**శ్రీనివాసరావు మృతి సీపీఎంకు తీరని లోటు**

**పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు**

**కూనవరం సెప్టెంబర్ 18. ప్రజా జ్యోతి** సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కర్నాటి శ్రీనివాసరావు మృతి పార్టీకి తీరని లోటని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు అన్నారు. శ్రీనివాసరావు మృతదేహాన్ని సీపీఎం నాయకులు, కార్యకర్తలు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ కర్నాటి శ్రీనివాసరావు పార్టీ పట్ల అంకితభావంతో పనిచేశారని తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించిన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారని అన్నారు. కూనవరం మండలంలో సీపీఎం పార్టీ విస్తరణకు ఆయన చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తగా ప్రారంభమైన ఆయన అనంతరం మండల కమిటీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తనవంతు పాత్ర పోషించారని తెలిపారు. ఆయన మృతి పార్టీకి, పార్టీ శ్రేణులకు



తీరని లోటుగా మిగిలిపోతుందని అన్నారు. శ్రీనివాసరావు మృతి విషయం తెలుసుకున్న సీపీఎం నాయకులు, కార్యకర్తలు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన కుటుంబానికి పార్టీ శ్రేణులు అండగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, పాయం సీతారామయ్య, బాబు బొర్రయ్య, యర్రం శెట్టి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు తలగాని నాగరాజు, శ్యామల కృష్ణ బొగ్గా సుబ్బయ్య, నానుపల్లి వెంకటేశ్వరావు, నాగమని, అమ్మాజి రాజు, బాబురావు, కార్యకర్తలు తదితరులు



పాల్గొన్నారు.

# 45 ఏళ్ల పార్టీ సేవకు గుర్తింపు

## బీజేపీ సీనియర్ నాయకుడు నోముల రామారావుకు ఘన సన్మానం

**కూనవరం సెప్టెంబర్ 18. ప్రజా జ్యోతి కూనవరం:** భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి గత 45 ఏళ్లుగా అంకితభావంతో సేవలందిస్తున్న సీనియర్ నాయకుడు నోముల రామారావును కూనవరం మండల బీజేపీ కమిటీ ఘనంగా సన్మానించింది. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులైన సందర్భంగా మండల అధ్యక్షుడు కరక పవన్‌కుమార్‌తో పాటు మండల కమిటీ సభ్యులు రామారావును శాలువాతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పార్టీ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించిన నోముల రామారావు మండల అధ్యక్షుడి స్థాయి నుంచి వివిధ జిల్లా, రాష్ట్ర బాధ్యతలను నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారని నాయకులు పేర్కొన్నారు. ప్రస్తుతం సీనియర్ నాయకుడిగా, సలహాదారుగా పార్టీ కార్యక్రమాలకు అండగా ఉంటూ కార్యకర్తల సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేస్తున్నారని కొనియాడారు. పార్టీనే తన ఇంటి పేరుగా భావిస్తూ 'బీజేపీ రామారావు'గా కార్యకర్తల హృదయాల్లో నిలిచిన నాయకుడు నోముల రామారావు అని నాయకులు పేర్కొన్నారు. అనారోగ్య సమస్యలను సైతం లెక్కచేయకుండా పార్టీ కార్యక్రమాల్లో



చురుగ్గా పాల్గొంటూ కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు అప్పగించడం పట్ల మండల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా నోముల రామారావుకు మండల పార్టీ తరఫున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కరక పవన్‌కుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు సోయంసుధా రాణి, యువ మోర్చా అధ్యక్షుడు పూనెం సురేష్, దళిత మోర్చా అధ్యక్షుడు కొవ్వాల రాజా, జిల్లా కార్యదర్శి నోముల సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శులు చూడబోయిన



వెంకటేశ్వర్లు, పాయం వెంకన్నబాబు, మండల ఉపాధ్యక్షులు బీవీఎస్ నారాయణ, పూసం ప్రసాద్, సోడే వెంకటేశ్వర్లు తదితర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ద్రాక్షారామలో ఘనంగా 25 ఏళ్లు సేవా సంకల్ప్ అభియాన్

**ద్రాక్షారామ సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76 వ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న "25 ఏళ్లు సేవా సంకల్ప్ అభియాన్" కార్యక్రమాల్లో భాగంగా రామచంద్రపురం మండలం ద్రాక్షారామలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో, సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కన్వీనర్, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు సమన్వయంతో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్రాక్షారామలోని బిజెపి పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రధాని నరేంద్ర మోదీ అభివృద్ధి, సంక్షేమ పథకాల ఎగ్జిబిషన్‌ను ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, సత్యం ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. మోదీ నాయకత్వం దేశాభివృద్ధికి దోహదపడుతోందని పేర్కొంటూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వాసంశెట్టి సత్యం, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్రి చిట్టిబాబు బిజెపి నేతలతో కలిసి కేక్ కట్ చేశారు. ఎగ్జిబిషన్‌లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, రైతులు,



మహిళలు, యువత, పేదలు మరియు వివిధ వర్గాల ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను ఆకేటి శ్రీకృష్ణ ప్రజలకు వివరించారు. విచ్చేసిన అతిథులకు మోదీ అందిస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాల బుక్ లెట్ లను బిజెపి నాయకులు అవసరాల వీరవెంకట రమణ మూర్తి, గుర్రాల సత్యనారాయణ, చందు, కొట్టువాడ హరిబాబు, సలాది సతీష్ నాయుడు, గాణాల కళ్యాణ్, రాజేశ్వరి, రాయుడు రామకృష్ణ తదితరులు అందజేశారు ముఖ్య అతిథులు వాసంసెట్టి సత్యం పెంకే అన్నపూర్ణ సాంబశివరావు, కొత్తపల్లి అరుణ రాంబాబు తదితరులను ఆకేటి శ్రీకృష్ణ ఘనంగా సత్కరించారు. సాయంత్రం శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రధాని మోదీ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆశీర్వాద దీపాలు వెలించారు ఈ కార్యక్రమంలో పుల్లెల రామమూర్తి, అయ్యప్ప, పద్మావతి, సుజాత ఇంధన సత్యనారాయణ, దక్షిణా మూర్తి, తొలేటి సూర్య, ఆళ్ల నారాయణ బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ధోమ తెరలు వాడండి!.
# డెంగ్యూ బారి నుండి రక్షణపొందండి!..

**రేఖపల్లి పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్!..**

**వి.ఆర్.పురం,సెప్టెంబర్18(ప్రజాజ్యోతి ప్రతినిధి)**దోమ కాటు ద్వారా డెంగ్యూ,వస్తుందని, మలేరియా, లాంటి ప్రాణంత వ్యాధులు దరిచేరకుండా అనేక రకాల ఆనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం, ఉందని అందుకే ప్రతిఒక్కరు దోమల వాడకంలో ధోమకాటు నియంత్రణలో భాగస్వాములు కావాలని, వరరామచంద్రాపురం, మండల రేఖపల్లి,పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్, పిలుపునిచ్చారు. శుక్రవారం,మాజీ సర్పంచ్ పూనెం సరోజిని, చేతుల మీదుగా ధోమ తెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్, మాట్లాడుతూ, వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాలతో ధోమతెరలు, పంపిణీ చేశామని వివరించారు. ప్రజలు తమఇళ్లలో ఆరుబయట ఎక్కడ



డ్రమ్ములు, డబ్బాలో, బకెట్లో ఇతర వస్తువుల్లో మూతలు లేకుండా వారంరోజులు మించి ఉండవద్దని చెప్పారు. ప్రతిఒక్కరూ తమ ఇళ్లల్లో విరివిగా దోమతెరలు ఉపయోగించాలని కోరారు. ఈ పంపిణీ కార్యక్రమంలో గ్రామస్తులు వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోదీ జన్మదినం సందర్భంగా సంగమేశ్వర ఆలయంలో దీపం వెలిగించి ప్రార్థనలు



**సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జి శ్రీనివాస్ నాయుడు** :-భారతదేశ ప్రధాని శ్రీ మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజా సేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ గారి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రధాని మోదీ చేస్తున్న కృషి కొనసాగాలని ఆకాంక్షించారు. దేశ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం మరింత శక్తిని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆదేశాల మేరకు, కూడేరు మండల అధ్యక్షులు బి. గోపాల్ ఆధ్వర్యంలో కూడేరు మండలంలోని శ్రీ సంగమేశ్వర దేవాలయంలో దీపం వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ గారికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, దేశం మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల సౌకర్యార్థం గుమ్మిలేరు మాజీ సర్పంచ్ గుణ్ణం రాంబాబు బల్లలు బహుకరణ.



**ఆలమూరు సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):**మండల కేంద్రం ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్ లోని సాయి చైతన్య ఆటో యూనియన్ సభ్యులకు వైఎస్ఆర్సిపి నాయకులు, గుమ్మిలేరు మాజీ సర్పంచ్ గుణ్ణం రాంబాబు ప్రయాణికుల సౌకర్యార్థం రెండు బల్లలు బహుకరించారు. బల్లలు బహుకరించిన గుణ్ణం రాంబాబు కు చైతన్య ఆటో యూనియన్ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి. 3వ రోజుకు చేరిన శాంతియుత నిరసన.



**ఆలమూరు సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):**వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆలమూరు మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు తాతపూడి ఇస్సాక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంమైన ఆలమూరు ధర్నా చౌక్ వద్ద వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న శాంతియుత ఉద్యమం మూడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆలమూరు మండలంలో గల పలు గ్రామాల్లో వీఆర్ఏలు గ్రామస్థాయిలో రెవెన్యూ శాఖ విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. తొమ్మిదేళ్లుగా రూ.10,500 వేతనంతో ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్ఏ లందరికీ తెలంగాణ తరహాలో పే స్కేల్ అమలు చేయాలని, నామినీగా పనిచేస్తున్న వారందరినీ వీఆర్ఏలుగా నియమించాలని, అర్హులైన వీఆర్ఏ లందరికీ 70 శాతం పదోన్నతి కల్పించాలని, మరణించిన వీఆర్ఏ కుటుంబాలలో ఒకరికి కారుణ్య నియామకం క్రింద ఉద్యోగం ఇవ్వాలని, పేద ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి న్యాయం చేయాలని కోరారు. వీఆర్ఏల శాంతియుత ఉద్యమాలను గుర్తించి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో వీఆర్ఏలందరూ ఐక్యంగా కదిలి ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కంతెటి శివరామారావు, ఉపాధ్యక్షుడు భువనగిరి యేసు, ట్రెజరర్ కుందేటి శ్రీను, గునపల్లి నాగేశ్వరరావు, సిద్దిల చంటిబాబు,ఏడిద వెంకటాద్రి, జీవా మండలం పరిధిలోని వీఆర్ఏలు పాల్గొన్నారు.

## కొత్త పైప్ లైన్ పనులను పరిశీలించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇంతియాజ్ అలీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నీలం హరికృష్ణ

**గుంతకల్లు సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** గుంతకల్లు పురపాలక సంఘం ఆలూరు రోడ్డు బండేమ్మ హోటల్ వద్ద 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.30 లక్షలతో డిఐ కొత్త పైప్ లైన్ పనులను శుక్రవారం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇంతియాజ్ అలీ మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నీలం హరికృష్ణ పనులను పరిశీలించారు.



# ముంపు మండలాల్లో కోర్టుల ఏర్పాటుకు హైకోర్టులో భద్రాచలం బార్ విజ్ఞప్తి

**ఎటపాక/చింతూరు, కుక్కునూరు కేంద్రాలుగా జె.ఎఫ్.సి.ఎం కోర్టులు ఏర్పాటు చేయాలని కోరిన న్యాయవాదులు**

**160 కి.మీ.కు పైగా ప్రయాణంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు**

**అప్పటివరకు వారానికి రెండుసార్లు క్యాంపు కోర్టులు నిర్వహించాలని వినతి**







**ఎటపాక, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంతర్భాగంగా ఉన్న పోలవరం ముంపు మండలాల ప్రజలకు న్యాయ సేవలను మరింత చేరువ చేయాలని కోరుతూ భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రతినిధులు అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులను కలిసి వినతిపత్రాలు అందజేశారు. పోలవరం జిల్లాలోని ఎటపాక లేదా చింతూరు కేంద్రంగా, ఏలూరు జిల్లాలోని కుక్కునూరు కేంద్రంగా జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులను ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం అమరావతిలోని హైకోర్టులో న్యాయమూర్తులతో భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రతినిధి బృందం సమావేశమై ముంపు ప్రాంతాల గిరిజన, గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న న్యాయపరమైన, రవాణా సమస్యలను వివరించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ శ్రీ జయసూర్య, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పోర్ట్‌ఫోలియో జడ్జి జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. హరినాథ్‌లను కలిసి తమ డిమాండ్లను వివరించారు. పోలవరం జిల్లా రంపచోడవరం కోర్టు పరిధిలోని చింతూరు, వి.ఆర్.పురం, కూనవరం, ఎటపాక మండలాల ప్రజలు కోర్టు వ్యవహారాల కోసం దాదాపు 160 కిలోమీటర్లకు పైగా దట్టమైన అటవీ ప్రాంతాలు, ప్రమాదకరమైన ఘాట్ రోడ్ల మీదుగా ప్రయాణించాల్సి వస్తోందని ప్రతినిధులు తెలిపారు. దీనివల్ల ప్రజలకు సమయం, ఆర్థిక వ్యయం, శారీరక శ్రమతో పాటు రవాణాపరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు ఈ నేపథ్యంలో పోలవరం జిల్లా పరిధిలో ఎటపాక లేదా చింతూరు ను కేంద్రంగా చేసుకుని శాశ్వత జె.ఎఫ్.సి.ఎం కోర్టును ఏర్పాటు చేయాలని కోరారు. కోర్టు ఏర్పాటు జరిగే వరకు ప్రజల ఇబ్బందులను తగ్గించేందుకు వారానికి కనీసం రెండుసార్లు క్యాంపు కోర్టు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఏలూరు జిల్లా పరిధిలోని కుక్కునూరు, వేలేరుపాడు మండలాల ప్రజలు కుక్కునూరు నుంచి జంగారెడ్డిగూడెం కోర్టుకు సుమారు 90 నుంచి 130 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోందని బార్ అసోసియేషన్ ప్రతినిధులు హైకోర్టు న్యాయమూర్తుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాంతానికి సంబంధించిన సివిల్, ఎక్సైజ్, ఫారెస్ట్, మెయింటెనెన్స్, డివిసి , ఎన్.ఐ. యాక్ట్ తదితర కేసులు కలిపి 900కు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ప్రజల న్యాయ సౌలభ్యం దృష్ట్యా ఏలూరు జిల్లా పరిధిలో కుక్కునూరు కేంద్రంగా క్యాంపు కోర్టును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాసన్ ను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. హరినాథ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సున్నం రమేష్, జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాసాచారి, జాయింట్ సెక్రటరీ తాత లలిత, లైబ్రరీ సెక్రటరీ పడాల కవిత, లేడీ రిప్రజెంటేటివ్ ఎం. తరుణి, సీనియర్ న్యాయవాదులు రావి రామ్మోహన్, పేరాల వెంకటేశ్వర్లు, ముత్యాల కిషోర్, పేరాల నాగరాజు, కే. అరుణశ్రీ, కాపుల ప్రకాష్, పోకల మోహనకృష్ణ, పామరాజు తిరుమలరావు, అవులూరి సత్యనారాయణ, ఎస్. నర్మద, ఎం.వి. రమ, పాపినేని రామాశ, తానికొండ వాసు, బి. రామకృష్ణ, వలవల సురేష్ కుమార్, విజ్జగిరి రవితేజ, కొత్తపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు





**వేలేరుపాడు : 18సెప్టెంబర్ వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్)** వేలేరుపాడు బీజేపీ పార్టీ మండల కమిటీ గురువారం మేడేపల్లి గ్రామములో ఉన్న రామాలయంలో మండల అధ్యక్షుడు ఓలేటి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 76 వ జన్మదిన వేడుకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా మోదీ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ కలిగి ఉండాలని రామాలయంలో పూజలు నిర్వహించారు. ఆశీర్వాద దీపాలు వెలిగించి మహిళలు దేశ ప్రధాని మోదీకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల అధ్యక్షులు బాలకృష్ణ,ప్రధాన కార్యదర్శి సారె. బాబ్జి మాట్లాడుతూ ముందుగా, ప్రియతమ నాయకుడు నరేంద్ర మోదీ కు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ ఒక గొప్ప బలమైన నాయకుడు అని, మోదీ నాయకత్వం లో 2047 వికసిత్ భారత్ లక్ష్యం తప్పక నెరవేరుతుంది అని, మన భారత దేశం ప్రపంచ దేశలకు దిశా నిర్దేశం చేయగల స్థాయికి మన మోదీ తీసుకువెళ్తున్నారని అన్నారు,మోదీ మన భారత దేశానికే కాకుండా ప్రపంచ దేశాలకు కూడా నాయకత్వం వహించగల శక్తి సామర్థ్యాలు ఉన్న వ్యక్తి గా కొనియాడారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిదిగా జనసేన పార్టీ మండల ప్రధాన కార్య దర్శి మేచినేని. సంజయ్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ముందుగా నరేంద్ర మోదీ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ,దేశ చరిత్ర లోనే మంచి సమర్థ వంతమైన నాయకుడు మోదీ అని అన్నారు. భారత దేశం నేడు అన్ని రంగాలలో ముందు కు వెళుతూ అన్ని వర్గాల ప్రజలకు అందరకు వారి జీవన ప్రమాణాలు మెరుగు పరిచే విదంగా పాలన కొనసాగిస్తున్నారు అని తెలియ జేశారు. మోదీ నాయకత్వం లో భారత దేశం ఎంతో అభి వృద్ధి చెందుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు బి శివరాం, భాను, చంటి, సాయి, శంకర్, నవీన్ కుంజా. లక్ష్మయ్య బీజేపీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.అంతకు ముందు వేలేరుపాడులోని స్థానిక టీడీపీ కార్యాలయంలో నరేంద్ర మోదీ పుట్టినరోజు వేడుకలను టీడీపీ నాయకులు కార్యకర్తల మధ్యన జరుపుకున్నారు, టపాసులు పేల్చి కార్యకర్తలకు, అభిమానులకు మిఠాయిలు పంచారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, టీడీపీ నాయకులు కోటిపల్లి ముత్యాలరావు, కరుటూరి రాధాకృష్ణ, బీరం అంజిబాబు, సంతోష్, సలీమ్, కురిమెళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల పోరులో ఊహించని ఫలితాలు!..

**ఐక్యంగా ఉంటే అద్భుతాలు సృష్టిస్తాం!..**

**జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..**





**వి.ఆర్.పురం, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ స్పష్టమైన కార్యాచరణ తో ముందుకు సాగుతుందని, వరరామచంద్రాపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, తెలిపారు. శుక్రవారం ప్రజాజ్యోతి ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావడం కూటమి ప్రభుత్వానికి బలంగా మారుతోందన్నారు.గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో రానున్న రెండున్నరేళ్లలో పల్లెల్లోరోడ్ల రూపురేఖలు పూర్తిస్థాయిలో మారే అవకాశం ఉందని, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజాప్రయోజనకర నిర్ణయాలు జనసేనకు అదనపు బలాన్ని చేకూరుస్తాయని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రామంలో పార్టీ బలాబలాలను అంచనా వేయడంతో పాటు, స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజల్లో నమ్మకం ఉన్న నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, కూటమి ఐక్యంగా పని చేస్తుందని, స్థానిక ఎన్నికల పోరులో సమన్వయంతో ముందుకు వెళ్లి కూటమి లక్ష్యాలను సాధిస్తామని, ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మహిళలు, యువతను పార్టీ కార్యక్రమాల్లో మరింత భాగస్వాములను చేసి ప్రజా సమస్యలను నాయకత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు సంబంధించి కాలనీల నిర్మాణం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు అద్భుతంగా పని చేస్తున్నారని, చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, ప్రజలసమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పార్టీ పని చేస్తుందని స్పష్టం చేశారు.ప్రతి గ్రామంలో జనసేన పార్టీకి, పవన్ కళ్యాణ్‌కు అంకిత భావంతో పనిచేసే కార్యకర్తలు ఉన్నారని, వారి సమష్టి కృషితో పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. యువతలో రాజకీయ చైతన్యం పెరుగుతోందని, స్థానిక ఎన్నికల్లో యువత కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. వరరామచంద్రాపురం, మండలంలోని 7(ఏడు )ఎం.పీ.టీ.సీ. స్థానాల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కార్యాచరణ చేపడతామని ఆయన తెలిపారు. మెజారిటీ స్థానాలపై ప్రత్యేక దృష్టి సారించి, పార్టీ శ్రేణుల సమన్వయంతో ఎన్నికలను ఎదుర్కొంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో యువత కీలకంగా నిలిచేఅవకాశాలు కొట్టి పారేయలేమని, ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సారి ఫలితాలు ఎవ్వరు ఊహించని విధంగా మారే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఏది ఏమైనా ఫలితాలు కూటమికి అనుకూలంగా ఉంటాయని ధీమా వ్యక్తంచేశారు.

### కాపు,బలిజ జేపీసీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మహేష్.



**ఆలమూరు సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):** ఆలమూరు మండలం పినపళ్ల గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి మహేష్ ను ఏపీ కాపు, బలిజ ఉపకులాల జేఏసీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించారు. జేఏసీ చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి బాధ్యతలు దక్కడంపై పినపళ్ల మాజీ సర్పంచ్ సంగీత సుభాష్, జేఏసీ నాయకులు, గ్రామస్తులు, శ్రేయోభిలాషులు మహేష్ ను అభినందించారు. కాపు,బలిజ ఉపకులాల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు.

### ఎంపీపీ, ఎంపీటీసీల గౌరవ వేతనాలు ఎప్పుడిస్తారు?

**ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్**

**--చెన్నూరు, కడప జిల్లా**



ఐదేళ్ల పదవీ కాలం ముగిసే దశకు వస్తున్నా, గ్రామీణ ప్రజలకు సేవలందిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఎంపీపీ, ఎంపీటీసీలకు 40 నెలలుగా గౌరవ వేతనాలు చెల్లించకపోవడంపై చెన్నూరు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 60 నెలల గౌరవ వేతనాలకు గాను ఇప్పటివరకు కేవలం 20 నెలల వేతనాలు మాత్రమే చెల్లించారన్నారు.ఎంపీపీ, ఎంపీటీసీల గౌరవ వేతనాల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలకు గౌరవ వేతనాలు సకాలంలో చెల్లిస్తున్న ప్రభుత్వం, ఎంపీపీ, ఎంపీటీసీల బకాయిలను ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు.ఎంపీపీ, ఎంపీటీసీలకు పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనాలను విడుదల చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయాన్ని పలుమార్లు తీసుకెళ్లామని చీర్ల సురేష్ యాదవ్ తెలిపారు. అలాగే ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కూడా పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి స్పందన రాలేదన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న ప్రజాప్రతినిధుల పట్ల ప్రభుత్వం తగిన విధంగా స్పందించి, పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు.

### ప్రజల వద్దకే పాలన - సమస్యల పరిష్కారానికి కలెక్టర్ ఆదేశం

**ప్రత్యేక పీజీ ఆర్ఎస్‌లో భారీగా అర్జీలు**



**అప్పట్ల సెప్టెంబరు 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా.అధికార యంత్రాంగమే వారి వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకుని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వాసుదేవ అధికారులను ఆదేశించారు. మార్టూరు మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)లో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.మార్టూరు, యద్దనపూడి మండలాల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు భూ సమస్యలు, రెవెన్యూ, సంక్షేమం, వ్యవసాయం తదితర అంశాలపై తమ ఫిర్యాదులను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మొత్తం 268 అర్జీలు అందగా.. వీటిలో 165 రెవెన్యూ శాఖకు, 103 ఇతర శాఖలకు సంబంధించినవిగా అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను కేవలం కార్యాలయాల్లో పరిశీలించి సరిపెట్టకుండా, అవసరమైన సందర్భాల్లో అర్జీదారులను వెంటబెట్టుకుని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. సమస్య స్వరూపాన్ని ప్రత్యక్షంగా తెలుసుకుని నిబంధనల మేరకు వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించిన ఒక నెల. ఒక నియోజకవర్గం. నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పీజీఆర్ఎస్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఏ.వి. విజయలక్ష్మి, డీపీఓ ఎల్. ప్రభాకర్‌రావు, డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్. విజయమ్మ, జిల్లా వ్యవసాయాధికారిణి ఏ. లక్ష్మి, మార్క్‌ఫెడ్ డీఎం కారుణశ్రీ, పశుసంవర్ధక శాఖ జేడీ వేణుగోపాల్, జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి శ్రీనివాసరావు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సత్యనారాయణ, జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారి రాజేష్, ఇతర జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఆర్థిక సాక్షరతే లక్ష్యం

## బ్యాంకింగ్, పెట్టుబడులు, సైబర్ మోసాలపై ఆర్బీఐ 'అప్లిఫ్ట్' అవగాహన





**శంఖవరం : సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి న్యూస్)**నేటి డిజిటల్ యుగంలో ఆర్థిక లావాదేవీలు రోజురోజుకూ విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ సేవలు, పొదుపు, పెట్టుబడులు, డిజిటల్ చెల్లింపులు, సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని పలువురు అధికారులు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల్లో ఆర్థిక సాక్షరతను పెంపొందించడంతో పాటు, విద్యార్థులకు ఆర్థిక విషయాలపై సరైన అవగాహన కల్పించేలా వారిని సన్నద్ధం చేయాలనే లక్ష్యంతో భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) ఆధ్వర్యంలో కత్తిపూడి శివారు సీతమ్మపేట గ్రామంలోని రిఫరల్ స్కూల్‌లో శుక్రవారం 'అప్లిఫ్ట్' కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ (ఎల్డీఎం) సి.హెచ్.ఎల్.వి. ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆర్బీఐ మేనేజర్ రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు బ్యాంకింగ్ వ్యవస్థ, ఆర్థిక నిర్వహణ, పొదుపు, పెట్టుబడులు, డిజిటల్ లావాదేవీలు, సైబర్ మోసాల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.స్కూల్ ప్రిన్సిపాల్ బలరాం మహంతి మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారికి ఆర్థిక విషయాలపై ప్రాథమిక అవగాహన కల్పించడం కూడా ఎంతో ముఖ్యమన్నారు. కుటుంబాల్లో ఆర్థిక నిర్ణయాలు తీసుకునే సమయంలో సరైన సమాచారం, అవగాహన ఉండటం వల్ల భవిష్యత్‌లో అనేక సమస్యలను నివారించవచ్చన్నారు. ఉపాధ్యాయులు ఆర్థిక అంశాలపై అవగాహన పెంచుకుని, ఆ విషయాలను విద్యార్థులకు సులభమైన పద్ధతిలో వివరించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్బీఐ అధికారులు బ్యాంకింగ్ సేవలను సురక్షితంగా వినియోగించుకునే విధానాలను వివరించారు. పొదుపు ఖాతాల ప్రాముఖ్యత, డిజిటల్ చెల్లింపుల వినియోగం, యూపీఐ లావాదేవీల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆర్థిక ప్రణాళిక, వివిధ పెట్టుబడి అవకాశాలపై అవగాహన కల్పించారు. పెట్టుబడులు పెట్టే ముందు సంబంధిత సంస్థలు, పథకాల విశ్వసనీయతను పరిశీలించాలని, అధిక లాభాలు వస్తాయని ఆశ చూపే అనుమానాస్పద పథకాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ మోసాలపై కూడా అధికారులు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. బ్యాంకు అధికారులు, ప్రభుత్వ సంస్థల పేరుతో వచ్చే అనుమానాస్పద ఫోన్‌కాల్స్, సందేశాలు, లింకులను నమ్మవద్దని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం కార్డు వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్ వంటి గోప్య సమాచారాన్ని ఇతరులతో పంచుకోకూడదని స్పష్టం చేశారు. అత్యవసరమని చెప్పి వ్యక్తిగత లేదా బ్యాంకింగ్ వివరాలు కోరే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.డిజిటల్ చెల్లింపులు సౌకర్యవంతంగా ఉన్నప్పటికీ, వాటిని జాగ్రత్తగా వినియోగించడం ద్వారా మాత్రమే ఆర్థిక నష్టాలను నివారించగలమని అధికారులు తెలిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బ్యాంకింగ్ సేవలు, పెట్టుబడులు, డిజిటల్ లావాదేవీలు సైబర్ మోసాల నివారణకు సంబంధించిన పలు సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఆర్థిక అంశాలపై విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే అవగాహన పెంపొందించేందుకు అప్లిఫ్ట్ వంటి కార్యక్రమాలు ఉపయోగకరంగా ఉంటాయని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ పాలస్ రవీంద్ర, డైరెక్టర్ రేణుక, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎటపాక అంగన్వాడీలో దోమతెరల పంపిణీ

**సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి**

**పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులను నియంత్రించవచ్చు**

**దోమతెరల వినియోగంతో మలేరియా, డెంగ్యూ నుంచి రక్షణ**

**టీడీపీ రాష్ట్ర నాయకులు మువ్వా శ్రీనివాస్**







**ఎటపాక, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):**వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండటంతో పాటు తగిన జాగ్రత్తలు పాటించాలని టీడీపీ రాష్ట్ర నాయకులు మువ్వా శ్రీనివాస్ సూచించారు. ఎటపాక మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఆయన చేతుల మీదుగా దోమతెరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ వంటి దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులతో పాటు ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమల నివారణకు దోమతెరలను తప్పనిసరిగా వినియోగించాలని కోరారు. నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ వర్షాకాలంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని తాగడంతో పాటు వేడి ఆహార పదార్థాలను మాత్రమే తీసుకోవాలని తెలిపారు. అపరిశుభ్రమైన నీరు, ఆహారం కారణంగా టైఫాయిడ్, వాంతులు, విరేచనాలు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ఇంటి పరిసరాల్లో మురుగు నీరు నిల్వ లేకుండా చూడాలని, ఖాళీ టైర్లు, కొబ్బరి చిప్పలు, పనికిరాని వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీరు నిల్వ ఉంటే దోమల లార్వాలు వృద్ధి చెంది దోమల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. మురుగు నీరు నిలిచే ప్రాంతాల్లో అవసరమైన చోట వేస్ట్ ఆయిల్ వినియోగించాలని తెలిపారు. దోమతెరలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఉపయోగించాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్బయ్య, మాజీ జెడ్పీటీసీ గొడేటి రవికుమార్, వార్డు సభ్యులు అలవాల వెంకట్రావు, సచివాలయ సిబ్బంది, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్త, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే ఆరోగ్యకరమైన బాల్యం

## బాల్య వివాహాల నివారణపై సమష్టిగా దృష్టి పెట్టాలి



**బాపట్ల సెప్టెంబరు 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం, పరిశుభ్రతతో పాటు విద్య, రక్షణ ఎంతో కీలకమని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు పేర్కొన్నారు. జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాపట్లలోని అన్నం సతీష్‌కుమార్ బాబు కళ్యాణ మండపంలో శుక్రవారం జిల్లా స్థాయి పోషణ మహోత్సవాలను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి సువర్ణ మాట్లాడుతూ చిన్నారులకు అవసరమైన పోషకాహారం, రక్షణ, సంరక్షణ సేవలను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. గర్భిణులు, బాలింతలు, ఐదేళ్లలోపు చిన్నారులకు అందించే పౌష్టికాహారంతో పాటు అంగన్‌వాడీల్లో విద్య, ఆరోగ్యం, ఆహార భద్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. గుడ్డు, చిక్కీ, పాలు, రాగిజావ వంటి పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలల రక్షణలో అంగన్‌వాడీ కార్యకర్తల పాత్ర కీలకమన్నారు. గ్రామస్థాయిలో 18 ఏళ్లలోపు పిల్లల అవసరాలను గుర్తించి వారికి తగిన సహాయం అందించడంతో పాటు బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.జిల్లా వైద్యశాఖకు చెందిన డాక్టర్ అబ్రహం లింకన్ మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు, తద్వారా వచ్చే టీనేజీ గర్భధారణతో బాలికలు ఆరోగ్యపరమైన సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. బాల్య వివాహాల నివారణకు ఐసీడీఎస్ సిబ్బంది చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. శిశువు ఆరోగ్యానికి పుట్టిన వెంటనే తల్లిపాలు ఎంతో అవసరమని తెలిపారు.డీఆర్‌డీఏ డీపీఎం సనిత మాట్లాడుతూ గ్రామస్థాయిలో విద్య, వైద్యం, పోషకాహారం, బాలల రక్షణపై వివిధ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సీడీపీఓలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు, ఆశా వర్కర్లు, డీసీపీయూ, సఖి వన్‌స్టాప్ సెంటర్, చైల్డ్‌లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిమజ్జన వేళ అప్రమత్తం సముద్రతీరాల్లో భద్రత కట్టుదిట్టం

**వాడరేవు రామాపురం తీరాల్లో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ**



**చీరాల సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వినాయక నిమజ్జనాల నేపథ్యంలో సముద్రతీరాల్లో భద్రతా చర్యలను పోలీసులు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ శుక్రవారం వాడరేవు, రామాపురం బీచ్‌లలో నిమజ్జన ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లాలో గుర్తించిన 86 నిమజ్జన ప్రాంతాల్లో భక్తుల భద్రతకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా వాడరేవు, రామాపురం, సూర్యలంక, పెనుమూడి తదితర ప్రాంతాల్లో ఇతర జిల్లాల నుంచి కూడా భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.సూర్యాస్తమయం తర్వాత సముద్రంలోకి ఎవరూ దిగరాదని, రాత్రి వేళల్లో క్రేన్ ద్వారా మాత్రమే విగ్రహాల నిమజ్జనం చేయాలని సూచించారు. మద్యం సేవించి సముద్రంలోకి వెళ్లడం, లోతైన ప్రాంతాలకు ఈత కోసం వెళ్లడం చేయరాదన్నారు. చిన్నారులు, వృద్ధుల విషయంలో ఉత్సవ కమిటీలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.నిమజ్జన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, డ్రోన్లు, వాచ్‌టవర్లతో నిఘా ఏర్పాటు చేయడంతో పాటు మెరైన్, ఫైర్, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వాహనాలను నిర్దేశిత ప్రాంతాల్లోనే పార్కింగ్ చేయాలని, అత్యవసర పరిస్థితుల్లో 112 లేదా 100కు సమాచారం అందించాలని ఎస్పీ తెలియజేశారు సమాచారం.

# తాడిగూడ గ్రామ రైతులకు పట్టాల పంపిణీ.

**పాల్గొన్న అనంతగిరి మండల జడ్పి.టి.సి గంగరాజు.**

**కూటమి నాయకులు రంజిత్. శంకర్రావు.**



**భీమన్న. అనంతగిరి మండలం. సెప్టెంబర్ 18. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి పంచాయతీ. తాడిగూడ గ్రామానికి చెందిన. 24. మంది గిరిజన రైతులకు స్థానిక వీఆర్వో దేవుడు. సర్వేర్. రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం నాడు జడ్పిటి.సి గంగరాజు. కూటమినాయకులు శంకర్రావు.రంజిత్ భీమన్న. తదితరులు పంపిణీ చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రి సర్వే నిర్వహించి ఎటువంటి భూ సమస్యలు లేకుండా ప్రతి రైతుకు భూ హక్కు పత్రాలు రెవెన్యూ అధికారులు గ్రామాల్లో కొచ్చి అందజేయడం చాలా ఆనందకరమైన విషయమని ప్రభుత్వ పనితీరును.ప్రభుత్వం అధికారుల పనితీరును కొనియాడారు. ముఖ్యంగా సర్వేర్ కొండ కోనలు తిరిగి సర్వే పద్ధతులు పాటించి మునుముందుకు ఎటువంటి ఇబ్బంది ప్రతి రైతు పడకుండా సర్వే నిర్వహించి ఈరోజు పట్టాలు అందజేయడం శుభపరిణమని రైతులు సర్వేర్ కుకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు. ప్రజాప్రతినిధులు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోట్ల పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ



**ప్రజాజ్యోతి న్యూస్ ప్యాపిలి సెప్టెంబర్ 18**ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి 75వ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన నిర్వాహకుడు, టిడిపి నాయకుడు గండికోట రమేష్ తన సొంత నిధులతో స్వీట్లు పంపిణీ చేసి కోట్ల కుటుంబం పై తనకున్న అభిమానాన్ని చాటుకున్నాడు.

# మునగాకులో క్యాలిసీయం విటమిన్లు పుష్కలం!..

**వంటకాల్లో ఆకుకూరలు ఎంతోమేలు!..**

**మునగాకులో అద్భుతమైన పోషకాలు!..**

**ప్రాజెక్టు అధికారిని మల్లిక!..**






**వి.ఆర్.పురం, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** పోలవరం జిల్లా సమగ్రశిశు అభివృద్ధి సేవాపథకం కూనవరం, ప్రాజెక్టు అధికారి వి మల్లిక, పర్యవేక్షణలో 9వ జాతీయపోషణ మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం, వరరామచంద్రా పురం, మండలం చిన్న మట్టపల్లి పంచాయతీ, చింతరేగుపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు ఈ సందర్భంగా విభాగ పర్యవేక్షకురాలు పద్మావతి, మాట్లాడుతూ మునగాకును నిత్యం వంటకాలలో వినియోగించడం వల్ల అద్భుతమైన ఫలితాలు ఉంటాయని,ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. మునుగాకులో విటమిన్లు ఖనిజాలు సమృద్ధిగా ఉండటంతోపాటు క్యాలిసీయం, ఇనుము, శాతం అధికంగా ఉంటుందని వివరించారు. చిన్నారులు గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, ప్రతిరోజు వైవిధ్య భరితమైన పోషకాహారం తీసుకోవాలనని సూచించారు. అంగన్వాడీ, కేంద్రంలో చిన్నారులకు వేడిగా వండిన పౌష్టికాహారం అందించటం, పరిశుభ్రత పాటించటం, సమాజంలో భాగస్వామ్యంతో పోషకాహార లోపాన్ని నివారించడం ప్రతికుటుంబం ఆరోగ్య పరిరక్షణలో బాధ్యతగా వ్యవహరించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి మాతృ వందన పథకం గర్భిణీలు, బాలింతలకు, అందించేసే వలు తల్లిబిడ్డల సంరక్షణ సమతుల్యం ఆహార ంవ్యక్తి గత పరిశుభ్రత తదితర విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామ పెద్దలు,కిశోర బాలికలు, యువజన కమిటీ సభ్యులు, అంగన్వాడి సిబ్బంది రంగమ్మ, కనక లక్ష్మి, సునీత, నాంచారమ్మ, లక్ష్మి, సరోజిని, అన్నపూర్ణ,అనూష, రాములమ్మ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత రైతు కూలీ సంఘం, ఐఎఫ్టియు జిల్లా నాయకులు కలసి ఉమా హాస్పిటల్లో చికిత్స పొందుతున్న బొమ్మ గారిని కలిసి పరామర్శించడం జరిగింది



**సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు** :-14-09-2026 నతారీకున కుర్రకోడు నుండి కూడేరు మండలానికి ద్విచక్ర వాహనంలో వస్తుండగా బైకు అదుపుతప్పి కొర్రకోడు పొమ్మన్న అఖిల భారత రైతు కూలీ సంఘం కూడేరు మండల కమిటీ సభ్యుడు క్రింద పడడంతో ఒళ్లంతా గాయాలపాలై కుడికాలు విరగడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు వెంటనే కుమార్ హాస్పిటల్ కి చేరుకొని బొమ్మను కలిసి ఆయన పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పి ఆయన తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ కృష్ణ అఖిల భారత రైతుకుడే సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈ హెచ్ రాయుడు అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఎర్రి స్వామి ఐఎఫ్టియు జిల్లా నాయకులు కామ్రేడ్ లక్ష్మీనారాయణ ఐఎఫ్టియు నాయకులు పాల్గొన్నారు.

## బేతంచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ క్యాంప్



**బేతంచర్ల, సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి)**ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన 'సేవా సంకల్ప అభియాన్'లో భాగంగా బేతంచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాగరిక అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా బీజేపీ ఇన్‌చార్జి పీడీ పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీడీ పార్థసారథి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తున్నాయని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నంద్యాల జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి నాగమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప అభియాన్'లో భాగంగా ప్రజలకు ఆరోగ్య సేవలు అందించేందుకు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహించకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు సందు వెంకటరమణ, జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మోహన్‌రావు, రమేష్‌బాబు, బీజేపీ నాయకులు, కార్య కర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. మెడికల్ క్యాంపులో 200 మందికి పైగా పాల్గొన్నారు.

## ఈ నెల 21, 22 తేదీల్లో పిఠాపురంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రభంజనం.. పగడ్బందీగా ఏర్పాట్లు!



**పిఠాపురం (ప్రజా జ్యోతి)** ఈనెల 21, 22 వ తేదీలల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లా....పిఠాపురం నియోజక వర్గ పర్యటన సందర్భంగా బహిరంగ సభ ఏర్పాటు నిమిత్తం పిఠాపురం ఆర్ ఆర్ బి హెచ్ గ్రౌండ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్... బహిరంగ సభ వద్ద వేదిక,బ్యారి కేటింగ్ వ్యవస్థ,స్టాల్స్ ఏర్పాట్లు, సంబంధిత అంశాలపై అధికారులతో చర్చించారు... అనంతరం కొండెవరం, రథాల పేట, అంబేద్కర్ కాలనీ,అగ్రహారం లో డిప్యూటీ సీఎం పర్యటన నిమిత్తం ఏర్పాటు లో భాగంగా జిల్లా కలెక్టర్ పరిశీలించారు.పాడా కార్యాలయం లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్రా ష్ట్ర ఉప ముఖ్యమంత్రి రెండు రోజుల పర్యటన కు అధికారులు సమన్వయం తో పని చేయండి. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్... ఈనెల 21, 22 వ తేదీలలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజక వర్గ పర్యటన లో భాగంగా పగడ్బందీ గా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ లో భాగంగా చెట్ల పొదలను శుభ్రం చేయాలని, రోడ్ల ను పరిశుభ్రంగా ఉంచాలని డి పి ఓ సూచించారు. పర్యటన లో భాగంగా తగిన బ్యారికెడింగ్ ను ఏర్పాటు చేయాలని సూచించారు.నెల 21,22 వ తేదీ లలో పర్యటన లో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ తో ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలకు సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు పగడ్బందీ గా చేయాలనన్నారు. 22 వ తేదీ బహిరంగ సభ లో స్టాల్ ఏర్పాటు,సభ కు వచ్చు ప్రజలకు అవసరమైన త్రాగునీరు,ఇతర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.. వైద్య ఆరోగ్య శాఖ వారు మెడికల్ క్యాంప్ తో పాటు అంబులెన్స్ సర్వీస్,స్పెషలిస్ట్ డాక్టర్లు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ ఏర్పాట్లు పరిశీలన మరియు సమావేశం లో అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్,ఆర్డిఓ మల్లిబాబు,పాడా పిడి శివ రామ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు...

## రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌కు గొల్లప్రోలు విద్యార్థి సూర్య కిరణ్ ఎంపిక




**గొల్లప్రోలు,ప్రజా జ్యోతి** పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో కాకినాడలోని పి.ఆర్. బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ సెమినార్‌లో గొల్లప్రోలు విద్యార్థి ప్రతిభ చాటాడు. 'ఇండియన్ ఎనర్జీ బాస్కెట్ 2047' అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల్లో గొల్లప్రోలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి విశ్వనాథం సూర్య కిరణ్ జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాడు. ఈ విజయంతో విజయవాడలో జరగబోయే రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌కు సూర్య కిరణ్ ఎంపికయ్యాడు. ఈ సెమినార్‌లో జిల్లా వ్యాప్తంగా 20 పాఠశాలల నుండి 35 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ద్వితీయ స్థానం సాధించిన సూర్య కిరణ్‌కు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు ఇందుకూరి భారతి గైడ్ టీచర్‌గా వ్యవహరించి తగిన మార్గదర్శకత్వం అందించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన సూర్య కిరణ్‌ను, సహకరించిన గైడ్ టీచర్ భారతిని గొల్లప్రోలు మండల విద్యా శాఖాధికారులు వెన్న శ్రీనివాస రావు, వెంకట శివ ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఆశాభి మరియు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ సూర్య కిరణ్ విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించండి

**ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ**



**కూనవరం సెప్టెంబర్ 18. ప్రజా జ్యోతి** ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని,అప్పటి 100గ్రాస్ సాలరీ ఇవ్వాలని కోరుతూ చేస్తున్న సమ్మె కార్యక్రమం లో భాగంగా ఈ రోజు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కూనవరం లో ఉద్యోగులు వారి డిమాండ్స్ ను పోస్టర్స్ రూపంలో చూపిస్తూ నిరసన తెలియజేయడం జరిగింది, ప్రభుత్వం ఉద్యోగులకు న్యాయం చేస్తామని 30 రోజులు సమయం కావాలని అడిగిన సమయం కూడా వచ్చేలా నెల 3 వ తేదీన పూర్తి అవుతుందని అప్పటిలోగా ఉద్యోగులకు ప్రభుత్వం నుండి సానుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నామని ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కో ఛైర్మన్ టి జోగారావు ఆశ భావం వ్యక్తం చేశారు ఒకవేళ ఉద్యోగులకు న్యాయం చేయని పరిస్థితిలో ఉద్యోగుల నుండి వ్యతిరేకత మొదలవుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ చింతూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి తాటి రామకృష్ణ, కె పాలీన, వై అనసూర్య, పి రాజమణి, పి దేవి ప్రసన్న కుమారి, తదితరులు పాల్గొన్నారు

## చేబ్రోలులో ఆటో దొంగతనం కేసులో ముగ్గురికి జైలు శిక్ష




**గొల్లప్రోలు,18 ప్రజా జ్యోతి** చేబ్రోలులో జరిగిన ఒక ఆటో దొంగతనం కేసులో నిందితులకు పిఠాపురం కోర్టు జైలు శిక్ష విధించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... 2025 ఫిబ్రవరి 10వ తేదీన చేబ్రోలు ఈబీసీ కాలనీ మెయిన్ రోడ్డు సమీపంలో నివసిస్తున్న పాకృతి దుర్గ ప్రసాద్ తన ఇంటి బయట పార్క్ చేసిన ప్యాసింజర్ ఆటో దొంగతనానికి గురైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు గొల్లప్రోలు ఎస్సై ఎన్. రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో యానాంకు చెందిన పెమ్మడి ఆశీర్వదం (36), తూరంగి డ్రైవర్స్ కాలనీకి చెందిన పెందుర్తి లోవరాజు (30), కరప మండలం బావరం గ్రామానికి చెందిన కళ్ళు కృష్ణ అర్జున్ (42)లను ముద్దాయిలుగా గుర్తించారు. వారి నుంచి దొంగిలించిన ఆటోను రికవరీ చేసి, నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుపై విచారణ పూర్తికావడంతో, గురువారం పిఠాపురం జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వెంకట అపర్ణ తీర్పు వెలువరించారు. నేరం రుజువుకావడంతో మొదటి, రెండో ముద్దాయిలైన (1,2) పెమ్మడి ఆశీర్వదం, పెందుర్తి లోవరాజులకు ఏడాది చొప్పున జైలు శిక్ష, మూడో ముద్దాయి (ఏ3) కళ్ళు కృష్ణ అర్జున్‌కు మూడు నెలల జైలు శిక్ష విధిస్తూ మేజిస్ట్రేట్ తీర్పునిచ్చారు. ఈ కేసులో ప్రభుత్వం తరపున ఇన్‌చార్జ్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి. నాగరాజు వాదనలు వినిపించారు. కాగా, కేసును సమర్థవంతంగా పర్యవేక్షించిన పిఠాపురం సీఐ జి.వి.వి. సత్యనారాయణ, గొల్లప్రోలు ఎస్సై ఎన్. రామకృష్ణలతో పాటు, సాక్షులను, ఆధారాలను సకాలంలో కోర్టులో హాజరుపరిచేందుకు విశేష కృషి చేసిన కోర్టు కానిస్టేబుల్ వై. లచ్చిబాబులను పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు.

## అర్జీతో వస్తే పరిష్కారంతో పంపాలి

**బాపట్ల ఎమ్మెల్యే ప్రజా దర్బార్‌లో సమస్యల వెల్లువ**



**బాపట్ల సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార దిశగా అడుగులు వేయాలనే ఉద్దేశంతో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రజా దర్బార్ నిర్వహించారు. బాపట్ల మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోని నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ (పి,4) కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు అందించిన అర్జీలను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించి, సమస్యల తీవ్రతను తెలుసుకునేందుకు వారితో మాట్లాడారు. భూ, మున్సిపల్, సంక్షేమం, మౌలిక వసతులు తదితర అంశాలకు సంబంధించి ప్రజలు తమ ఇబ్బందులను వివరించారు. ప్రతి అర్జీని పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, త్వరితగతిన పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలు సమస్యను చెప్పేందుకు వచ్చినప్పుడు అది ఏ శాఖకు సంబంధించినదైనా సమన్వయంతో పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే వినతులకు స్పందన మాత్రమే కాకుండా, పరిష్కారం కనిపించేలా చర్యలు ఉండాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా ప్రతినిధిగా నిరంతరం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## గొల్లప్రోలులో మెడికల్ విద్యార్థి కి ఘన సన్మానం

**రూ.25 వేల ఆర్థిక సాయం అందజేసిన ఎమ్వీఆర్ ట్రస్ట్**



**గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** స్థానిక పట్టణంలోని మూడో వార్డుకు చెందిన ఎస్సీ సామాన్య కుటుంబానికి చెందిన మెడికల్ విద్యార్థిని శివకోటి ఆశా తేజశ్రీకి గొల్లప్రోలు మున్సిపల్ కమిషనర్ మరియు మలిరెడ్డి వెంకట్రాజు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. ముదదా మాలతిమ్మ మనవరాలైన ఆశా తేజశ్రీ ప్రతిభను గుర్తిస్తూ, ఎమ్వీఆర్ ట్రస్ట్ తరపున ఆమెకు రూ. 25,000 నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్వీఆర్ ట్రస్ట్ బోర్డు సభ్యులు కుర్రా నారాయణరావు, మలిరెడ్డి వెంకటరాజు, మరియు స్కూల్ వైస్ ప్రెసిడెంట్ మలిరెడ్డి నారాయణరావు మాట్లాడుతూ.. ఒక సామాన్య ఆటో డ్రైవర్ కుమార్తె అయి ఉండి, ఎంతో కష్టపడి మెడికల్ సీటు సాధించడం అభినందనీయమన్నారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థిని ఈ స్థాయికి ఎదగడం ఎంతో ఆనందకరమని, భవిష్యత్తులో కూడా ఆమె చదువుకు తమ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో పాటు విద్యార్థిని తల్లిదండ్రులు, బంధువులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆశా తేజశ్రీని అభినందించారు.

## 70 ఏళ్ల క్రితం కాలువలు తవ్వినప్పుడు ఎలా ఉన్నాయో.. ఇప్పుడు మళ్లీ అలా కనిపిస్తున్నాయి: చిత్రాడ రైతులు





**పిఠాపురం (ప్రజా జ్యోతి)** పిఠాపురం మండలం చిత్రాడ గ్రామం ఉపముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చొరవతో, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ సూచనల మేరకు పిఠాపురం బ్రాంచ్ కెనాల్ ప్రధాన కాలువలో లాంగ్ స్టిక్ మెషీన్ల ద్వారా డీసిల్టింగ్, జంగిల్ క్లియరెన్స్ పనులు నాణ్యతా ప్రమాణాలతో కొనసాగుతున్నాయి. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ గ్రామం వద్ద జరుగుతున్న కాలువ పనులను గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ ఛైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యతా ప్రమాణాలపై ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం స్థానిక రైతులతో మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. తాము ఎన్నో ఏళు ్లగా వ్యవసాయం చేస్తున్నామని, సుమారు 70 ఏళ్ల క్రితం కాలువలు తవ్విన సమయంలో అవి ఎంతో విశాలంగా, శుభ్రంగా ఉండేవని తెలిపారు. కాలక్రమేణా కాలువల్లో పూడిక పేరుకుపోవడం, పిచ్చి మొక్కలు పెరగడం వల్ల కాలువల విస్తీర్ణం దాదాపు సగానికి తగ్గిపోయిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కాలువల్లో జరుగుతున్న డీసిల్టింగ్, జంగిల్ క్లియరెన్స్ పనులతో తిరిగి కాలువలు విశాలంగా, శుభ్రంగా మారుతున్నాయని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. రైతులకు సాగునీటి సమస్యలు తగ్గి, కాలువలకు పూర్వ వైభవం వస్తుండటం ఆనందంగా ఉందని తెలిపారు. రైతుల ప్రయోజనాల కోసం చేపడుతున్న ఈ పనులు చిరకాలం గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ సంతోష్ కుమార్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్ చిత్రాడ జనసేన గ్రామ ఇన్‌చార్జ్ నంద్యాల జాన్ , వైస్ ఇన్‌చార్జ్ దేశిరెడ్డి సతీష్ బావిశెట్టి నందీశ్వరరావు, పెంట వెంకటేష్, పాలూరి మల్లేశ్వరరావు, కుక్కుల శ్రీనివాస్, శ్రీకోలా శ్రీనివాస్, రైతులు, ఇరిగేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 9 వ. జాతీయ పోషణ మహోత్సవాలు

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

## నిత్య ఆహారంలో మునగాకును భాగం చేసుకోవాలి







**కూనవరం, సెప్టెంబర్ 18: ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా సమగ్ర శిశు అభివృద్ధి సేవల (ఐసీడీఎస్) ప్రాజెక్టు అధికారి వి. మల్లిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 9వ జాతీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా కూనవరం మండలం పల్లూరు అంగన్వాడీ కేంద్రంలో పోషణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు వనజాక్షి మాట్లాడుతూ.. మునగాకును నిత్య ఆహారంలో వినియోగించడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. మునగాకులో విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండటంతో పాటు ఇనుము శాతం అధికంగా ఉంటుందని, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, బాలికలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతిరోజూ అందించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, సమాజ భాగస్వామ్యంతో పోషకాహార లోపాన్ని నివారించడం వంటి అంశాలపై కుటుంబాలకు అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే ప్రధానమంత్రి మాతృ వందన పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలు, తల్లి--బిడ్డల సంరక్షణ, సమతుల్య ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలను వివరించారు. ప్రతి కుటుంబం పోషకాహారం, ఆరోగ్య పర్యవేక్షణను బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది, చిన్నారులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# మన డ్వాక్రా మహిళలు సాధిస్తున్న ఆర్థిక అభివృద్ధిని ప్రపంచ దేశాలు చూస్తున్నాయి

## డ్వాక్రా మహిళల ఆత్మీయ సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు.





**పాలకొల్లు.ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. సెప్టెంబర్ 18.**రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలను ఎంతో సమర్థవంతంగా నడుపుకుంటూ డ్వాక్రా సంఘాల మహిళలు సా దిస్తున్న ఆర్థిక అభివృద్ధిని పొందుతున్న విజయాలను ప్రపంచమంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా చేస్తున్నారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో లయన్స్ కమ్యూనిటీ హాల్ నందు శుక్రవారం జరిగిన పోడూరు యలమంచిలి మండలాల డ్వాక్రా గ్రామ సంఘాల కార్యవర్గం డ్వాక్రా సి ఎ లతో జరిగిన ఆత్మీయ సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు. పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ మహిళలు ఎక్కడ గౌరవింపబడతారో అక్కడ దేవతలు సంచరిస్తారని మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధిస్తే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళలు ఆర్థిక శక్తిగా ఎదిగేలా భారతదేశంలోనే తొలిసారిగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసిన ఘనత చంద్రబాబు నాయుడు దేనని అన్నారు డ్వాక్రా సంఘాలు ఆర్థిక ప్రగతి సాధిస్తూ ముందుకు సాగాలన్నారు. బ్యాంకులలో కొందరు కోటీశ్వరులు కోట్లాది రూపాయలు రుణాలు తీసుకొని తిరిగి చెల్లించకుండా విదేశాలకు పారిపోయిన సంఘటనలు ఉన్నాయన్నారు కానీ బ్యాంకులలో లక్షల రూపాయలు అప్పుగా తీసుకుంటున్న డ్వాక్రా సంఘాలు ఎంతో క్రమశిక్షణతో తిరిగి చెల్లిస్తూ మరల రుణాలు తీసుకుంటూ ఆర్థిక ప్రయోజనం పొందుతున్నారన్నారు. డ్రాక్రా సి ఎలు సేవాభావంతో పనిచేయాలని ఎటువంటి పక్షపాతానికి అవినీతికి చోటు లేకుండా పని చేస్తూ సంఘ సభ్యుల నమ్మకము గౌరవము పెంపొందించుకోవాలన్నారు డ్వాక్రా సిఎ,లకు మొదట్లో జీతాలు లేవని తొలిసారిగా జీతాల వ్యవస్థను తీసుకువచ్చిన టిడిపి ప్రభుత్వం. వారికి ఒక యూనిఫారం ఉండాలని యూనిఫారం ఏర్పాటు చేసింది టిడిపి ప్రభుత్వమె నన్నారు. గ్రామాలలో డ్వాక్రా సంఘాలు తమ సమావేశాలను ఎక్కడో చావడి ఇళ్ళవద్ద ఆలయాల వద్ద ఏర్పాటు చేసుకోవటం చూసి డ్వాక్రా సంఘాలకు సొంత భవనాల సౌకర్యం కలుగజేయాలని డ్వాక్రా భవనానికి తాము అధికారంలో ఉండగా నిధులు మంజూరు చేసామన్నారు. 2019లో వైసిపి ప్రభుత్వం రావడంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి బదులు విధ్వంసం చేశారని ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన గొడ్డల పార్టీ అప్పుల మీద అప్పులు చేసి రాష్ట్రంలో చిల్లి గవ్వ లేకుండా చేశారన్నారు. పోలవరం, అమరావతి రాజధాని ధ్వంసమే కాదు, పాలకొల్లు లోను విధ్వంసం కనిపించిందని మంత్రి నిమ్మల అన్నారు. అభివృద్ధి పనులు చేపట్టకపోవటంతో డ్వాక్రా భవనాలు నిర్మాణం నిలిచిపోయాయన్నారు నేడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోదీల కలయికతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతున్నదన్నారు. గ్రామాలలో డ్వాక్రా సంఘాలకు భవనాలు పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేస్తున్నామన్నారు.డ్వాక్రా సంఘాలకు ఏమైనా సమస్యలు ఎదురైతే వాటిని పరిష్కరించడానికి నియోజకవర్గం ఎమ్మెల్యే గానే కాకుండా మీ కుటుంబ సభ్యుడిగా మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు కూటమి ప్రభుత్వం మహిళలకు ప్రయోజనాలు పెంపొందించడానికి ప్రాధాన్యత నిస్తున్నదని మంత్రి నిమ్మల తెలిపారు. కూటమి ప్రభుత్వంలో పెన్షన్ల సొమ్ము పెంపు, తల్లికి వందనం, అన్న క్యాంటీన్, ఏడాదికి మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణం వంటి సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి దిశగా పాలన నడుస్తుందన్నారు. వినాయక చవితి, దసరా పండుగలను పురస్కరించుకుని మంత్రి నిమ్మల రామానాయుడు తమ ధర్మారావు పౌండేషన్ తరపున డ్వాక్రా మహిళలకు చీరలు అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ టిడిపి నియోజకవర్గ నాయకులు జీవి పి బాబు జి సూర్యనారాయణ రాజు కే గౌరు నాయుడు ఎం శ్రీనివాసరావు దాసరి రత్నరాజు పి తులసీరావు పాలా నాగలక్ష్మి టి బాబురావు మేడిశెట్టి బుజ్జి వెంకటరావు తాళ్లూరి నాగరాజు ఎమ్ శ్రీనివాసరావు సత్యనారాయణ రాజు యల్లమెల్లి వెంకటరావు కుక్కల సత్యనారాయణ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి పద్మారావు జక్కంపూడి కుమార్ ఉన్నమట్ల కప్పర్ధి బిజెపి పట్టణ మహిళా అధ్యక్షురాలు అల్లూరి పద్మ వర్మ జనసేన నాయకులు తులా రామలింగేశ్వర రావు రియా ఉన్నమట్ల ప్రేమ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు

## పి.దొంతమూరులో ఘనంగా హెచ్ఐవీ పరీక్షల శిబిరం, అవగాహన

ర్యాలీ71 మందికి రక్త పరీక్షలు.. అందరికీ నెగెటివ్




**పిఠాపురం (ప్రజా జ్యోతి)** కాకినాడ జిల్లా పిఠాపురం మండలం పి.దొంతమూరు గ్రామ సచివాలయంలో శుక్రవారం హెచ్ఐవీ రక్తామూల్యాంకన శిబిరం, 'ఇంటెన్సిఫైడ్ ఐఈసీ' అవగాహన ర్యాలీ అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఏపీ శాక్స్ , జిల్లా లెప్రసి, ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి డాక్టర్ చలమయ్య, సీపీఎం బాలాజీ, సీఎస్ఓ బుచ్చిబాబుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి జనసేన పార్టీ గ్రామ కమిటీ ఇన్‌ఛార్జ్ కర్రి హరిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రక్త పరీక్షల కోసం విచ్చేసిన గ్రామీణులకు కౌన్సెలర్ శివన్నారాయణ తొలుత వ్యాధులపై ప్రాథమిక అవగాహన కల్పిస్తూ కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం ల్యాబ్ టెక్నీషియన్ భవానీ గ్రామానికి చెందిన 71 మందికి హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించగా, అందరికీ నెగెటివ్ అని నిర్ధారణ అయ్యింది. అనంతరం గ్రామంలో ప్రజలకు ఎయిడ్స్, టీబీ, కుష్టు వ్యాధులపై అవగాహన కల్పిస్తూ 'ఇంటెన్సిఫైడ్ ఐఈసీ' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన ఇన్‌ఛార్జ్ కర్రి హరిబాబు మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా సచివాలయ స్థాయిలోనే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. హెచ్ఐవీ, టీబీ, కుష్టు వంటి వ్యాధుల పట్ల గ్రామీణులకు సరైన అవగాహన ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు రాజబాబు, ఎంఎల్హెచ్‌పి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, మొబైల్ ఐసిటిసి సిబ్బంది, లింక్ వర్కర్ స్కీమ్ సూపర్వైజర్ రామకృష్ణ, రమణమ్మ, జనసేన పార్టీ నాయకులు, స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి 75వ జన్మదిన వేడుకలు ఘనంగా



**డోన్ : సెప్టెంబర్ 18,(ప్రజా జ్యోతి)**డోన్ పట్టణంలోని పాత బస్టాండ్ గాంధీ సర్కిల్ వద్ద మాజీ కేంద్ర మంత్రివర్యులు, డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి 75వ జన్మదినోత్సవ వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కలిసి 75 కేకులను కట్ చేసి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తూ డోన్ నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆయన మరెన్నో జన్మదిన వేడుకలను ఆరోగ్యంగా, ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పట్ల తమ అభిమానాన్ని, ఆత్మీయతను చాటుకున్నారు.

## యాగంటి క్షేత్రంలో మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కు స్వాగతం పలికిన కర్నూలు జోన్ ఉప కమిషనర్ ఎం. రామాంజనేయులు

శ్రీ ఉమామహేశ్వర స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎస్ఈసీ





**నంద్యాల జిల్లా:సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)**ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామివారి ఆలయాన్ని రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ సందర్శించారు. యాగంటి క్షేత్రానికి విచ్చేసిన ఆయనకు కర్నూలు జోన్ ఉప కమిషనర్ ఎం. రామాంజనేయులు ఆలయ ఈవో పాండురంగారెడ్డి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అధికారులు, అర్చకుల ఆధ్వర్యంలో నిమ్మగడ్డ రమేష్ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అర్చకులు ఆయనకు ఆలయ సంప్రదాయాల ప్రకారం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు యాగంటి క్షేత్రం యొక్క చారిత్రక, ఆధ్యాత్మిక విశిష్టతను ఆయనకు వివరించారు. ఆలయ నిర్మాణ శైలి, క్షేత్ర ప్రాశస్త్యం, స్వామివారి ప్రత్యేకతలు, భక్తుల కోసం అందుబాటులో ఉన్న సౌకర్యాల గురించి వివరించారు. యాగంటి ప్రకృతి సౌందర్యం, ఆధ్యాత్మిక వాతావరణం నిమ్మగడ్డ రమేష్‌ను ఆకట్టుకున్నాయి. స్వామివారి దర్శనం అనంతరం కొద్దిసేపు ఆలయ పరిసరాల్లో గడిపారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. నిమ్మగడ్డ రమేష్ యాగంటి క్షేత్రాన్ని సందర్శించిన సందర్భంగా ఆలయ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ టియూసీ కార్యదర్శి సూరెడ్డికి ఘన సన్మానం.



**ఆలమూరు సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి):**మాజీ ముఖ్యమంత్రి,వైయస్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి సూచన మేరకు,ఆలమూరు మండలం జొన్నాడ గ్రామానికి చెందిన గొలుగూరి సూరెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ టియూసీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ నియామకం పై వైయస్సార్సీపీ రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం కార్యదర్శి కొడమంచిలి హరీష్ ఆధ్వర్యంలోని బృందం గొలుగూరి సూరెడ్డిని ప్రత్యక్షంగా కలిసి ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా హరీష్ బృందం సూరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వకంగా అభినందించింది. ఈ కార్యక్రమంలో నేదునూరి ప్రశాంత్, గుబ్బల ప్రసాద్, బొంతు భరత్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ అందించిన ఈ కొత్త బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి, జిల్లాలో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. అంతేకాకుండా, భవిష్యత్తులో సూరెడ్డి ఇంకా మంచి స్థానాలకు చేరుకోవాలని, ప్రజా సేవలో మరింత ఎదగాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆశీర్వదించారు. ఈ నియామకం జిల్లా పార్టీ వ్యవహారాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని వారు అభిప్రాయపడ్డారు.

## న్యూస్,పత్రికలకు స్వేచ్ఛను ఇవ్వండి సార్



**డోన్( ప్రజా జ్యోతి )సెప్టెంబర్ 18** నంద్యాల జిల్లా డోన్ పట్టణం నందు శుక్రవారం ఉదయం డోన్ జర్నలిస్టులు ఐకమత్యంతో నిరసన ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ లో (ఏపీజెపిఎస్) నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు, జర్నలిస్టులు నాగరాజు, ఈశ్వర్ రెడ్డి , మహమ్మద్ భాష, మల్లికార్జున మొదలగు రిపోర్టర్లు మాట్లాడుతూ విధులలో భాగంగా పోలీస్ స్టేషన్ కు వెళ్ళిన పత్తికొండ విశాలాంధ్ర విలేఖరి నాగరాజును దుర్భాషలాడిన సిఐ జయన్ననుసస్పెండ్ చేయాలని మరియు నంద్యాలలో ఐ న్యూస్ విలేకరుల అక్రమ అరెస్టును నిరసిస్తూ శుక్రవారం పాత బస్టాండ్ నుండి ఆర్ డి ఓ ఆఫీస్ వరకు జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించి వినతి పత్రాన్నిఇచ్చారు ఐ న్యూస్,లోగుట్టు ప్రోగ్రామ్‌లో భాగంగా వచ్చిన కథనంపై వివరణ ఇవ్వకుండా అక్రమ కేసులను విలేకరులపై బనాయించి అరెస్ట్ చేయడం దారుణమని ఖండించారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడి చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు అందరూ కలిసి ఐకమత్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో జర్నలిస్టులపై దాడులు కించపరిచే చర్యలు పునరావృతమైతే పోరాటాలు చేయడానికి సిద్ధమేనని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు,

# టి రాయవరం హత్య కేసు సేదించిన ప్రత్తిపాడు పోలీసులు

--చేపల చెరువు వద్ద పథకం ప్రకారం హత్య.. నిందితుడి అరెస్ట్
--వివాహేతర సంబంధం నేపథ్యంలో హత్య..
--మూడు ప్రత్యేక బృందాలతో గాలింపు..
--ప్రత్తిపాడు పోలీసుల దర్యాప్తుతో వీడిన హత్య మిస్టరీ
-- వివరాలు వెల్లడించిన డీఎస్పీ ఏబీజీ తిలక్
--కేసు చేదించిన సీఐ బి ఎస్ అప్పారావు,ఎస్సై ఎస్ లక్ష్మికాంతంలను అభినందించిన ఉన్నతా అధికారులు



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం టి రాయవరం చేపల చెరువు వద్ద ఈ నెల 11న జరిగిన హత్య కేసును ప్రత్తిపాడు పోలీసులు ఛేదించారు. సీఐ బి సూర్య అప్పారావు నేతృత్వంలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దాపురం డీఎస్పీ ఏబీజీ తిలక్ సమక్షంలో నిందితుడిని మీడియా ముందు ప్రవేశపెట్టారు. డీఎస్పీ తిలక్ తెలిపిన వివరాల ప్రకారం.. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పడాల వాని లక్ష్మీపురం గ్రామానికి చెందిన వీర్ల జయ నాగ వెంకట సత్యనారాయణ అలియాస్ జయబాబు ఉద్దేశపూర్వకంగానే మోరు నరసింహారావును హత్య చేసినట్లు తెలిపారు. జయబాబు టి రాయవరం చేపల చెరువు వద్ద మేత డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు. మృతుడి కుమార్తె బలే నాగలక్ష్మితో జయబాబు వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై మృతుడు తన కుమార్తెను మందలించడంతో జయబాబు కక్ష పెంచుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో పథకం ప్రకారం అర్ధరాత్రి మోటార్ సైకిల్‌పై చేపల చెరువు వద్దకు చేరుకున్న నిందితుడు, తన వెంట తెచ్చుకున్న కత్తితో మోరు నరసింహారావు కంఠంపై కోసి, నడుముపై పొడిచి హత్యకు పాల్పడినట్లు వివరించారు. అనంతరం బీరువాలో ఉన్న మృతుడి సెల్‌ఫోన్, రూ.2 వేల నగదు, రోల్డ్‌గోల్డ్ వస్తువులను తీసుకుని నిందితుడు అక్కడి నుంచి పరారైనట్లు డీఎస్పీ తిలక్ తెలిపారు. నిందితుడిని న్యాయస్థానంలో హాజరు పరచనున్నట్లు వెల్లడించారు. త్వరితగతిన హత్య కేసును ఛేదించిన సీఐ బి.సూర్య అప్పారావు, ఎస్సై లక్ష్మీకాంతం, ప్రత్యేక బృందాల సిబ్బందిని జిల్లా ఎస్పీ జిబిందు మాధవ్, ఉన్నతాధికారులు అభినందించినట్లు డీఎస్పీ తెలిపారు.

## కామిని కొండ సురేంద్ర నాయుడు వారి వివాహ మహోత్సవం లో పాల్గొన్న పాలేఖరి కుటుంబ సభ్యులు



**సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** యంగ్ స్టూడెంట్ లీడర్ శ్రీ దాదులూరు సురేంద్ర నాయుడు గారి సోదరి వివాహ కార్యక్రమం, స్వగ్రామం దాదులూరు లో పాల్గొన్న కుల సేవకులు ,గౌరవనీయులు శ్రీ పరందామ అన్న గారు/ మాజీ పాలేగార్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు గుంతకల్లు పాలేకర్ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.నూతన దంపతులను ఆశీర్వచన శుభాకాంక్షలు తెలియజేసినారు, వందల సంవత్సరాల చరిత్ర కల్గిన చెన్నకేశవ స్వామి దేవాలయం, ప్రఖ్యాత దాదులూరు పోతులయ్య స్వామి, అక్కడే వెలసిన ఎర్రదొడ్డి గంగమ్మ దేవాలయం ను దర్శించుకున్నారు. గుంతకల్లు సంఘము సభ్యులు.జనరల్ సెక్రెటరీ –శ్రీ త్రిభువన్ నాయుడు. ట్రెజరర్ –శ్రీ బాల కృష్ణ నాయుడు.సీనియర్ కుల జాయింట్ సెక్రటరీ శ్రీ రవీంద్ర అన్నగారు. ప్రధాన అడ్వైజర్ శ్రీహత్తేబెలగల్ రంగస్వామి అన్న గారు /హోల్ సేల్ వ్యాపారి .కార్యవర్గ సబ్యులు శ్రీ రామ కృష్ణ నాయుడు గారు/ ఆర్కె.మొబైల్ సర్వీసెస్ జాయింట్ సెక్రటరీ శ్రీ శాంత కుమార్ నాయుడు /యూత్ కన్వీనర్.తదితర పాలేఖరి కుటుంబ సభ్యులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

## పేదల వైద్యానికి సీఎం సహాయనిధి భరోసా: కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ (ప్రజా జ్యోతి)** ఆర్థిక ఇబ్బందుల వల్ల ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తోందని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం కాకినాడలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన 10 మంది లబ్ధిదారులకు రూ.6,32,703 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ లబ్ధిదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితులను, అందుతున్న వైద్య సహాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న అర్హులైన ప్రతి కుటుంబానికి అండగా నిలవడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం ఇలాంటి సహాయ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** యూటీఎఫ్ ఏలేశ్వరం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాస్థాయిలో,మండలస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి,విద్యారంగానికి వారు అందిస్తున్న సేవలను అభినందించారు.విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తూ సమాజ అభివృద్ధికి ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామరాజు వర్మ, మండల విద్యా శాఖ అధికారులు అబ్బాయి, వరలక్ష్మి,యూటీఎఫ్ నాయకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో గుండ్లపల్లి కాలనీవాసులు రాస్తారోకో



**కంబదూరు సెప్టెంబర్ :18(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రంలోని గుండ్లపల్లి కాలనీలో రెండు రోజులుగా విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో కాలనీవాసులు శుక్రవారం రాత్రి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఎస్సై లోకేష్ అక్కడికి చేరుకుని ప్రజలతో మాట్లాడారు. సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కాలనీకి విద్యుత్ సరఫరా పునరుద్ధరించేలా చర్యలు చేపట్టారు. దీంతో కాలనీవాసులు ఆందోళన విరమించారు.

## గణపతి నవరాత్రుల వేడుకల్లో మురళీకృష్ణంరాజు

--అన్నదాన కార్యక్రమానికి ముదునూరి రూ.5 వేలు విరాళం



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ధర్మవరం గ్రామం రామారావుపేట కృష్ణుడు గుడి వీధిలో వినాయక చవితి సందర్భంగా నిర్వహిస్తున్న గణపతి నవరాత్రుల కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు పాల్గొన్నారు. కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన ఆయన గణపతి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి అన్నదాన కార్యక్రమానికి రూ.5 వేల విరాళాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మచ్చర్ల దాసు, కోలా తాతబాబు, మాజీ వైస్ సర్పంచ్ జువ్వల సత్యనారాయణ, జువ్వల దొరబాబు, కోన బాబ్జి, దాడి పుత్రయ్య, నల్ల వెంకటేష్, బలిజీ వీర్రాజు, మాదేపల్లి సూరిబాబు కర్రి రాము పెదిరెడ్డి కృష్ణ,మర్రి మురళి,పిట్టి లోవరాజు, పోకనాటి వరహాలరావు,దేవరపు రాంబాబు ,ఇంటి సత్తిబాబు, కృష్ణుడు గుడి కమిటీ సభ్యులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రెగ్యులరైజేషన్ ఉత్తర్వులు జారీ చేయాలని ఏహెచ్ఏల వినతి



**భీమవరం సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఉద్యోగుల సమస్యలపై భీమవరం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌లో పశ్చిమ గోదావరి జిల్లాలో పనిచేస్తున్న పశుసంవర్ధక సహాయకులు (ఏహెచ్ఏలు) తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో పనిచేస్తున్న 102 మంది ఏహెచ్ఏలకు రెండేళ్ల ప్రొబేషన్ కాలం పూర్తయి ఆరు నెలలు గడిచినా రెగ్యులరైజేషన్ ఉత్తర్వులు జారీ కాలేదని పేర్కొన్నారు.ఈ మేరకు ఏహెచ్ఏల ప్రతినిధులు భీమవరం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక ఉద్యోగుల గ్రీవెన్స్‌లో డీఆర్వో గ్లోరియాకు వినతిపత్రం అందజేశారు. ప్రొబేషన్ కాలం పూర్తయిన నేపథ్యంలో నిబంధనల ప్రకారం రెగ్యులరైజేషన్ ఉత్తర్వులు జారీ చేసి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఏవో వెంకటేశ్వరరావుతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- మలేరియా , డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి

- ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు



**పొందూరు ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే చర్యలు చేపట్టారు.ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు సూచించారు. ఇళ్ల చుట్టూ, కార్యాలయాలు, పాఠశాలలు, ఇతర పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. దోమల వృద్ధికి అవకాశం లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు.ప్రజలు కూడా డ్రై డే కార్యక్రమంలో భాగస్వాములై పరిశుభ్రతను పాటించాలని కోరారు. తమ ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండకుండా , ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనారోగ్యం సంభవించకుండా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిల్లి ఉషారాణి ,డిప్యూటీ ఎంపిడిఓ లు పొందూరు సింహాచలం దుంపల అప్పన్న, పంచాయతీ ఈ.ఓ పొన్నాడ జగదీష్ ,తాడివలస పి. హెచ్.సి డాక్టర్ కె నాగ పవన్ నవీన్ కింతలి పి. హెచ్.సి డాక్టర్ శివకుమార్ , డాక్టర్ అనూష తదితరులు పాల్గొన్నారు.

## టి రాయవరం హత్య కేసు సేదించిన ప్రత్తిపాడు పోలీసులు

--చేపల చెరువు వద్ద పథకం ప్రకారం హత్య.. నిందితుడి అరెస్ట్
--వివాహేతర సంబంధం నేపథ్యంలో హత్య..
--మూడు ప్రత్యేక బృందాలతో గాలింపు..
--ప్రత్తిపాడు పోలీసుల దర్యాప్తుతో వీడిన హత్య మిస్టరీ
-- వివరాలు వెల్లడించిన డీఎస్పీ ఏబీజీ తిలక్
--కేసు చేదించిన సీఐ బి ఎస్ అప్పారావు,ఎస్సై ఎస్ లక్ష్మికాంతంలను అభినందించిన ఉన్నతాధికారులు



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం టి రాయవరం చేపల చెరువు వద్ద ఈ నెల 11న జరిగిన హత్య కేసును ప్రత్తిపాడు పోలీసులు ఛేదించారు.సీఐ బి సూర్య అప్పారావు నేతృత్వంలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దాపురం డీఎస్పీ ఏబీజీ తిలక్ సమక్షంలో నిందితుడిని మీడియా ముందు ప్రవేశపెట్టారు.డీఎస్పీ తిలక్ తెలిపిన వివరాల ప్రకారం.. అనకాపల్లి జిల్లా పాయకరావు పేట మండలం పడాల వాని లక్ష్మీపురం గ్రామానికి చెందిన వీర్ల జయ నాగ వెంకట సత్యనారాయణ అలియాస్ జయబాబు ఉద్దేశపూర్వకంగానే మోరు నరసింహారావును హత్య చేసినట్లు తెలిపారు. జయబాబు టి రాయవరం చేపల చెరువు వద్ద మేత డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు.మృతుడి కుమార్తె బలే నాగలక్ష్మితో జయబాబు వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ విషయంపై మృతుడు తన కుమార్తెను మందలించడంతో జయబాబు కక్ష పెంచుకున్న ట్లు తెలిపారు.ఈ క్రమంలో పథకం ప్రకారం అర్ధరాత్రి మోటార్‌సైకిల్‌పై చేపల చెరువు వద్దకు చేరుకున్న నిందితుడు,తన వెంట తెచ్చుకున్న కత్తితో మోరు నరసింహారావు కంఠంపై కోసి,నడుముపై పొడిచి హత్యకు పాల్పడినట్లు వివరించారు.అనంతరం బీరువాలో ఉన్న మృతుడి సెల్‌ఫోన్,రూ.2 వేల నగదు, రోల్డ్‌గోల్డ్ వస్తువులను తీసుకుని నిందితుడు అక్కడి నుంచి పరారైనట్లు డీఎస్పీ తిలక్ తెలిపారు.నిందితుడిని న్యాయస్థానంలో హాజరు పరచను న్నట్లు వెల్లడించారు. త్వరితగతిన హత్య కేసును ఛేదించిన సీఐ బి.సూర్య అప్పారావు,ఎస్సై లక్ష్మీకాంతం,ప్రత్యేక బృందాల సిబ్బందిని జిల్లా ఎస్పీ జిబిందు మాధవ్, ఉన్నతాధికారులు అభినందించినట్లు డీఎస్పీ తెలిపారు.

# డోన్,లో వినాయకుని శోభాయాత్ర (నిమజ్జనం) విజయవంతముగా ముగిసినది





**డోన్,(ప్రజా జ్యోతి )సెప్టెంబర్ 18** నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో శ్రీనివాస్ నగర్ 32 వ వార్డు జర్నలిస్ట్ కే శ్రీనివాసులుయాదవ్, వీధి నందు, మరియు పక్క వీధి నందు సోమవారం నుండి శుక్రవారం వరకు ఐదు రోజుల పండుగ ప్రతిరోజు భక్తులు, విద్యార్థులు పూజా కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో, పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు,భక్తులకు వీధివాసులందరికీ ఉదయం ,రాత్రి అల్పాహారం ఏర్పాటు చేశారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు,ఐదవ రోజు శుక్రవారం వినాయకుని నిమజ్జనం సందర్భంగా కులమతాలకు అతీతంగా ప్రజలు భక్తులు ప్రతి ఒక్కరు ఉట్టి కార్యక్రమంలో పాల్గొని స్త్రీలు, పురుషులు ఉత్సాహంగా ఉట్టిని కొడుతూ రంగు నీళ్లు చల్లుకుంటూ తమ ఆనందాన్ని సంతోషాన్ని పంచుకున్నారు జర్నలిస్ట్ శ్రీనివాసులు యాదవ్ వీధి నందు మధ్యాహ్నం నాలుగు గంటలకు వినాయకుడి లడ్డు వేలంలోభక్తులు పాల్గొని వినాయకుని మొదటి పెద్ద లడ్డు 60,000 వేలకు భక్తుడు వేలంలో దక్కించుకున్నాడు, రెండవ చిన్న లడ్డు30,000 వేలకు భక్తులు వేలంలో దక్కించుకు న్నాడు, 20 రూపాయల నోట్లు(2000), వేలు వినాయకునికి మాలగా వేసిన దండ, ఇద్దరూభక్తులు19000 వేల రూపాయలకు దక్కించుకున్నారు, మొత్తం మూడింటికి, వేలంలోపాడిన పాట రేటు ఒక లక్ష, తొమ్మిది వేల, మూడురూపాయలు,శ్రీనివాస్ నగర్ 32వ వార్డు వినాయకుని కమిటీ యువకులు, పెద్దలు, భక్తులకు ఐదు రోజులపాటు ఏ చిన్న సమస్య లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేసి భక్తులకు ప్రజలకు విద్యార్థులకు,అందరికీ సౌకర్యం ఉండేలా శ్రద్ధ తీసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు శ్రీనివాస్ నగర్ వీధివాసులు వినాయకుని యువకుమిటికి, పెద్దలకు, అభినందనలు తెలిపారు, వినాయకుని శోబయాత్రతో ఈ కార్యక్రమం ముగిసినది,

## బంటనహాల గ్రామానికి ప్లాంట్ ఆరోత్సవం శ్రీమతి వైకుంఠం జ్యోతి



(ప్రజాజ్యోతి న్యూస్) **చిప్పగిరి సెప్టెంబర్ 18 రిపోర్టర్ వీరేష్** చిప్పగిరి మండలం, బంటనహాల గ్రామ ప్రజలకు మరియు నాయకులకు శుభవార్త! కూటమి ప్రభుత్వ సహకారంతో, శ్రీమతి వైకుంఠం జ్యోతి ప్రత్యేక చొరవ మరియు కృషి ఫలితంగా బంటనహాల గ్రామంలో రూపుదిద్దుకున్న పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబడుతోంది.

**ప్రారంభోత్సవ పనులు:**

**ఆర్.ఓ వాటర్ ప్లాంట్:** గ్రామస్థులకు పరిశుభ్రమైన, స్వచ్ఛమైన తాగునీటిని అందించడానికి. **స్మశాన వాటిక వద్ద కల్వర్టు బ్రిడ్జ్:** సుదీర్ఘ 75 ఏళ్ల నిరీక్షణకు తెర దించుతూ నిర్మించిన నూతన బ్రిడ్జ్.ఈ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం శ్రీమతి వైకుంఠం జ్యోతి గారి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించబడినది కావున, బంటనహాల గ్రామ నాయకులు, చిప్పగిరి మండల నాయకులు, కూటమి కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## చెన్నమ్మర్ అరుగు వద్ద గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి)** కడప జిల్లా మైలవరం మండలం దొడియం గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా చెన్నమ్మర్ అరుగు వద్ద గణేష్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులు, గ్రామస్థులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గణేష్ యూత్ సభ్యులు స్వయంగా అన్నదాన కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేసి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించారు. గ్రామంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. చిన్నారులు, మహిళలు, యువతతో పాటు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వినాయక ఉత్సవాల సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేయడం ద్వారా భక్తులకు సేవ చేసే అవకాశం లభించిందని గణేష్ యూత్ సభ్యులు తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఉత్సవాల్లో పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

## అంగరంగ వైభవంగా గణనాధునికి కుంకుమార్చన కార్యక్రమం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** వినాయక చవితి నవరాత్రి వేడుకల్లో భాగంగా పొందూరు మండల కేంద్రంలో వెంకటేశ్వర కాలనీలో వినాయక నవరాత్రి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. 25 ఏళ్లుగా శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది శుక్రవారం నాడు పురోహితులు కూనపులి వినయ్ శర్మ వేద మంత్రోర్చనలతో గణనాధునికి కుంకుమార్చన కార్యక్రమాన్ని వైభోపవేతంగా జరిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన చేశారు. గణనాథుని నామస్మరణతో ఆ ప్రాంగణం మారుమ్రోగింది.

## హెల్మెట్ ధరించండి!..

**భాద్యత,భద్రతపై దృష్టి పెట్టండి!..**

**ఎస్సై షేక్ సాధిక్!..**



**వి.ఆర్.పురం, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి ప్రతినిధి)**తరచుగా ప్రమాదాలు చూస్తున్నాం చింతూరు వద్ద జరిగిన ప్రమాదంలో హెల్మెట్ లేని వ్యక్తి మృత్యువాత పడ్డారు.హెల్మెట్ ధరించిన వారు ప్రాణాలతో చిన్న,చిన్న,గాయాలతోబయటపడ్డారు.మండల ప్రజలు గమనించండి,ఒక్కసారి కుటుంబంకోసం ఆలోచన చేయండి.వాహనాలు తో ప్రయాణించే వాళ్ళు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోండి.బాధ్యత మరవద్దని వరరామచంద్రాపురం,ఎస్సై షేక్ సాధిక్,మండల ప్రజలను కోరారు.

# పిఠాపురం మండలం లో జడ్పిటిసి, ఎంపీపీ మరియు ఎంపీటీసీలకు ఘన సన్మానం....!!

### అభివృద్ధి కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారని ప్రశంసలు..!





**పిఠాపురం మండలం (ప్రజా జ్యోతి)** పిఠాపురం నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, పిఠాపురం మండల ఎంపీడీఓ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జడ్పిటిసి, ఎంపీపీ మరియు ఎంపీటీసీల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్, పిఠాపురం మండల జడ్పీటీసీ సభ్యుడు బుర్రా అనుబాబుతో పాటు పిఠాపురం మండల ఎంపీపీ కన్నాబత్తుల కామేశ్వరరావును మరియు పిఠాపురం మండలంలోని ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. వీరందరి పదవీకాలం సెప్టెంబర్ 23తో ముగియనున్న నేపథ్యంలో, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు మరియు అభిమానులు కలిసి వారికి శాలువా కప్పి, గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... జడ్పీ వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు, ఎంపీపీ కన్నాబత్తుల కామేశ్వరరావు మరియు ఎంపీటీసీలు పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో భవిష్యత్తులో కూడా నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం జనసేన పార్టీ ఫైన్ మాన్ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్, ఏలేరు ప్రాజెక్టు వైస్ చైర్మన్ వూటా నానిబాబు, ఆంధ్రప్రదేశ్ శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, పిఠాపురం రూరల్ మండలం జనసేన ఇన్చార్జ్ వెన్నా జగదీష్, అన్నవరం దేవస్థానం కమిటీ సభ్యులు తోలేటి శిరీష, గంజి గోవిందరాజు, పిఠాపురం మండలం వైస్ ఇంచార్జ్ నిమ్మన దుర్గ బాబు, బాలేపల్లి రాంబాబు, పిల్లా దినేష్,పిల్లా శివశంకర్,కారపురెడ్డి వెంకటేష్ , పిల్లా రమ్య జ్యోతి,పిల్లా లోవ రాజు, అడపా శివరామకృష్ణ, నంద్యాల జాన్, కొండపల్లి శివయ్య,మాదేపల్లి శ్రీను దాసం పట్టాభి, దేశిరెడ్డి సతీష్, జవాది జోగేశ్వరరావు, రామిరెడ్డి చిన్న, రంగనాథం రాజు, వివిధ గ్రామాల ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌతాళంలో సీజనల్ హాస్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమం







**కౌతాళం, సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** కర్నూలు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ అధికారి మరియు ఏపీసీ వారి ఆదేశాల మేరకు, కర్నూలు జిల్లా కౌతాలం మండలం బాపురం గ్రామంలోని ఎంపీయుపిఎస్ జడ్.పి.హెచ్. పాఠశాలలో సీజనల్ హాస్టల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఈరోజు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌతాలం మండల విద్యాశాఖ అధికారి- ఎంఈఓ -2 - వి. శోభారాణి మరియు హెచ్ఎం మేడమ్ మరియు హెచ్ఎం టీ. ముకప్ప జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం బి. పెద్దయ్య సార్ పాల్గొని సీజనల్ హాస్టల్ ను ప్రారంభించారు. అలాగే గ్రామంలో టీడీపీ నాయకులు వీరేష్ మండల ఉపాధ్యక్షులు మరియు టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ డా.ఎన్. రాజానంద మరియు టీడీపీ. నాయకులు గిరి పాల్గొన్నారు.బాపురం టీడీపీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీజనల్ హాస్టల్ ముఖ్య ఉద్దేశ్యం గురించి వివరించారు. ముఖ్యంగా వలస వెళ్లే కుటుంబాలకు చెందిన పిల్లలు విద్యకు దూరం కాకుండా, మైగ్రేషన్ కారణంగా డ్రాప్అవుట్స్‌కు గురికాకుండా నిరంతరం విద్యను కొనసాగించేలా సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పిల్లలు తమ చదువును కొనసాగిస్తూ ఉన్నత విద్యను అభ్యసించేలా ఈ కాలానుగుణ హాస్టల్ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు.అదేవిధంగా ఎంఈఓ -2 వి. శోభారాణి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులకు సీజనల్ హాస్టల్ గురించి అవగాహన కల్పించడంతో పాటు, టిఫిన్, రాత్రి భోజనం మరియు రోజు పాఠశాలకు హాజరై తమ విద్యను కొనసాగించాలని సూచించారు బాపురం-సతమ్మవ గ్రూప్, బాపురం -2 లక్ష్మమ్మవ గ్రూప్, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, మరియు ,సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మెంబెర్స్ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

# కౌతాళంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా వస్తున్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి







**కౌతాళం సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** కౌతాళం మండలం వైయస్సార్సీపీ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు మరియు సమావేశం నిర్వహించబడుచున్నాయి.ఈ కార్యక్రమాలకు మంత్రాలయం నియోజకవర్గ శాసనసభ్యులు వై. బాలనాగిరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయుచున్నారు. కార్యక్రమ వివరాలు కౌతాళం శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర సీసీ రోడ్డు ప్రారంభోత్సవం.. వైయస్సార్సీపీ మండల స్థాయి విస్తృత సమావేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు ఐడి కార్డుల పంపిణీ..తేదీ: 19-9-2026 శనివారం సమయం: మధ్యాహ్నం 3:00 గంటలకు..వేదిక: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ కౌతాళం మండలం కావున కౌతాళం మండలంలోని గౌరవనీయ మండల నాయకులు, జెడ్పిటిసి, ఎంపీపీ, ఎంపిటిసిలు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులందరూ పెద్ద సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.

# వెన్నుపోటు పొడవడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య

**--స్థానిక సంస్థల ఎన్నికలను ఛాలెంజ్‌గా తీసుకోవాలి**

**--మాజీ మంత్రి తోట నరసింహం**



**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వెన్నుపోటు పొడవడం వెన్నతో పెట్టిన విద్య అని మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోట నరసింహం విమర్శించారు. కిర్లంపూడి మండల కేంద్రంలోని శ్రీ తోట గోపాలకృష్ణ కల్యాణ మండపంలో శుక్రవారం 'వెన్నుపోటు ప్రభుత్వం.. వెన్నుపోటు పాలనపై పోరు' కార్యక్రమం నిర్వహించారు. తొలుత మాజీ మంత్రి ముద్రగడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెనగంటి రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి తోట నరసింహం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ అధికారం కోసం కూటమితో జతకట్టి, అమలు కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అధికారం చేపట్టిన అనంతరం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. రైతులకు ఎరువులు సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నారని, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు విఫలమయ్యారని తోట నరసింహం విమర్శించారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఛాలెంజ్‌గా తీసుకుని పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకుడు ఒమ్మి రఘురాం, కాకినాడ జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు రామకుర్తి చంద్రమూర్తి, వైసీపీ నాయకులు తోట బాబ్జి, తోట అయ్యన్న, వేగి రామకృష్ణ, పాముల చంటిబాబు అంబటి చిన్నా, పెంటకోట నాగబాబు,పాఠంశెట్టి కృష్ణమూర్తి, అడబాల సుబ్బారాయుడు, పలికెల గంగరాజు, అడబాల సుబ్బారాయుడు, తోట వేణు, ఓలేటి రాజు, దాడి రాజా, అరుబోలు వాసు, రామకుర్తి మూర్తి, చలగళ్ల దొరబాబు, రావుల గణేష్, మక్కా లక్ష్మీపార్వతి, ముర్రా చిట్టిబాబు, ఆడారి మహేష్, కర్రి వెంకటరమణ, పెద్దిరెడ్డి లక్ష్మణ్, శెట్టి సోమరాజు, ఆడారి సుధాకర్‌తో పాటు అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సరస్వతి పల్లె గ్రామ సర్పంచ్ రేసులో యువత నమ్మిన నాయకుడు టిడిపి జిల్లా ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి పిల్లిండ్ల మహేష్

**రామాపురం సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సరస్వతి పల్లె గ్రామంలో రాజకీయ వేడి మొదలైంది. గ్రామ అభివృద్ధికి ఎవరు నాయకత్వం వహిస్తారా? అనే చర్చ ప్రతి ప్రతి పొలం గట్టు మీద వినిపిస్తోంది. ఈ చర్చలో ఇప్పుడు ఒక పేరు బలంగా, ప్రముఖంగా వినిపిస్తోంది. అదే పిల్లిండ్ల మహేష్.

**ఒక సామాన్య కార్యకర్త నుండి అసాధారణ నాయకుడిగా ప్రస్థానం:**

పిల్లిండ్ల మహేష్ అంటే కేవలం ఒక పేరు కాదు, ఒక ప్రయాణం. మాజీ తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి, ఈరోజు తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ఎదిగారు. ఈ ఎదుగుదల వెనుక పదవుల కోసం పాకులాట లేదు, ప్రజల కోసం పరితపించిన తపన ఉంది. యువత ఉపాధ్యక్షుడిగా ఉన్నప్పుడే ఆయన గ్రామంలోని యువకుల సమస్యలను తన సొంత సమస్యలుగా భావించారు. అందుకే ఆయనకు యువతలో అంత గట్టి పరిచయం, అభిమానం.

**ప్రజాసేవే పరమావధిగా:**

పార్టీ పదవి వచ్చిన తర్వాత చాలామంది నాయకులు జిల్లా కేంద్రానికే పరిమితం అవుతారు. కానీ మహేష్ మాత్రం తన గ్రామానికే పరిమితం కాకుండా, గ్రామంలోనే ఉంటూ ప్రజల మధ్యే ఉన్నారు.

**- అందరి వాడు:** కులం, మతం, పార్టీ అనే తేడా లేకుండా ఎవరు పిలిచినా పలికే మనస్తత్వం ఆయనది.

**- అన్యాయంపై పోరాటం:** ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అణగారిన వర్గాల హక్కుల కోసం, వారికి రావాల్సిన సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం పోరాడుతున్నారు.

**- యువతకు స్ఫూర్తి:** "రాజకీయం అంటే సేవ" అని నిరూపిస్తూ, నేటి యువత రాజకీయాల వైపు రావాలని, గ్రామాన్ని మార్చాలని ప్రోత్సహిస్తున్నారు. ఎందుకు మహేష్ కావాలి? అనే ప్రశ్నకు ప్రజలే ఇస్తున్న సమాధానం సరస్వతి పల్లె గ్రామానికి ఇప్పుడు కావాల్సింది కేవలం ఒక సర్పంచ్ కాదు. గ్రామాన్ని భవిష్యత్తు వైపు నడిపించే ఒక విజన్ ఉన్న నాయకుడు కావాలి. అనుచరులు చెబుతున్న మాటల్లో నిజం ఉంది– "పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నాం". ఇది పదవి కోసం ఆరాటం కాదు, బాధ్యత కోసం సిద్ధపడటం. అధిష్టానం ఆదేశం కోసం ఎదురుచూడటం అనేది ఆయనకు పార్టీ పట్ల ఉన్న క్రమశిక్షణకు నిదర్శనం. సరస్వతి పల్లె గ్రామ రాజకీయాల్లో ఇప్పుడు ఆసక్తికరంగా మారిన ఈ పేరు, రేపటి ఎన్నికల్లో గ్రామ అభివృద్ధికి కొత్త అధ్యాయాన్ని లిఖిస్తుందని



గ్రామస్తులు బలంగా నమ్ముతున్నా, ఇది ఒక వ్యక్తి గెలుపు కాదు, గ్రామంలోని ప్రతి యువకుడి ఆశయానికి, ప్రతి పేదవాడి ఆత్మగౌరవానికి నిదర్శనంగా నిలుస్తుంది. పిల్లిండ్ల మహేష్ లాంటి యువ నాయకులు ముందుకు వస్తేనే గ్రామ స్వరాజ్యం సాధ్యం.

# సమస్యల పరిష్కారానికి సర్వ సభ్య సమావేశం వేదిక కావాలి

**– మండలంలో సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి**

**– రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్,ఎమ్మెల్యే కూన రవికుమార్ సర్వ సభ్య సమావేశంలో ఎంపీపీ , ఎంపిటిసి లకు ఘనంగా సన్మానం**







**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**మండల పరిధిలోని ప్రజా సమస్యలను చర్చించి వాటికి పరిష్కార మార్గాలు చూపేందుకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వేదికగా నిలవాలని రాష్ట్ర పి.యూ.సి చైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పొందూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కిల్లి ఉషారాణి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ నెల 23వ తేదీతో జెడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఇదే చివరి సర్వసభ్య సమావేశమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల అనంతరం నూతన మండల పరిషత్ కార్యవర్గం ఏర్పడిన తర్వాత సభ్యులంతా పరస్పరం సహకరించుకుంటూ మండల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పొందూరు మండలంలో రూ. 16 కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. మరో రూ. 26.72 కోట్లతో 17 అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధమైనట్లు వెల్లడించారు. రహదారుల నిర్మాణంతో గ్రామాలకు రాకపోకలు మెరుగుపడటంతో పాటు భూముల విలువలు పెరిగి రైతులకు ఆర్థికంగా ప్రయోజనం కలుగుతోందన్నారు. మండల కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీలో అంగన్వాడీ కేంద్రానికి కేటాయించిన స్థలం ఆక్రమణపై ఎంపీటీసీలు బాడాన హారిక, అనకాపల్లి వాణి పీవోను ప్రశ్నించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ఆక్రమణలను తొలగించి, అక్కడ నూతన అంగన్వాడీ భవన నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో అధికారులపై ఫిర్యాదులు నమోదైతే సంబంధిత అధికారులు కఠిన చర్యలకు గురయ్యే అవకాశం ఉందని ఎమ్మెల్యే హెచ్చరించారు. పొందూరు ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించి ఫిర్యాదులు అందుతున్నాయని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. త్వరలో జరగనున్న ఎస్ఎంసీ ఎన్నికలు ఎలాంటి వివాదాలకు తావులేకుండా ప్రశాంతంగా, శతశాతం పూర్తయ్యేలా చూడాలని ఎంఈఓలను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను నాయకులు, కార్యకర్తలు ప్రజలకు విస్తృతంగా వివరించాలని ఎమ్మెల్యే రవికుమార్ సూచించారు.

**ఎంపీపీ ఎంపీటీసీ లకు ఘన సత్కారం :**

మండల పరిషత్ కార్యవర్గం పదవీకాలం ఈ నెల 23వ తేదీతో ముగియనున్న నేపథ్యంలో ఎంపీపీ కిల్లి ఉషారాణితో పాటు ఎంపీటీసీలు, ప్రత్యేక ఆహ్వానితులను ఎమ్మెల్యే కూన రవికుమార్ ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో ఎస్.వాసుదేవరావు, తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల



ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అందించిన సహకారాన్ని ఎమ్మెల్యే, అధికారులు అభినందించారు. భవిష్యత్‌లోనూ ప్రజాప్రతినిధులుగా విజయం సాధించి ప్రజలకు సేవలందించాలని రవికుమార్ ఆకాంక్షించారు. అనంతరం తన సతీమణి,మాజీ ఎంపీపీ కూన ప్రమీల ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి. ఎ.సి.ఎస్ అధ్యక్షులు వండాన మురళీ టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు, జి.ఎస్. డబల్యూ.ఎస్ ఏ. ఓ మధుసూదన రావు ,సీనియర్ సహాయకులు కోనారి అనజనేజయులు టైపిస్ట్ రాజేష్ జూనియర్ సహాయకులు సునీల్ కుమార్,ఈ.ఓ పొన్నాడ జగదీష్ ,పొందూరు సామాజిక ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పేడాడ సుజాత కింతలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకర్ తాడివలస డాక్టర్లు నవీన్ కల్యాణ్ అనూష,ఎంపీటీసీలు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ బ్యాటరీల చోరీ ముఠా అరెస్ట్.. రూ.3.75 లక్షలు స్వాధీనం

**--ప్రత్తిపాడు పోలీసుల ఆపరేషన్.. బ్యాటరీ దొంగల అరెస్ట్**

**--బెట్టింగ్, జూదాలకు బానిసలై బ్యాటరీల చోరీ వివరాలు వెల్లడించిన డీఎస్పీ ఏబీజీ తిలక్**

**--చోరీ కేసును ఛేదించిన సీఐ బిఎస్ అప్పారావు,ఎస్సై లక్ష్మికాంతం, శ్రీహరిబాబులను అభినందించిన ఉన్నతాధికారులు**

**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు, అన్నవరం, కిర్లంపూడి, గండేపల్లి, పిఠాపురం, తొండంగి, తుని, అనపర్తి తదితర ప్రాంతాల్లో సెల్‌టవర్ బ్యాటరీలను చోరీ చేస్తున్న ముఠాను ప్రత్తిపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పెద్దాపురం డీఎస్పీ ఏబీజీ తిలక్ పర్యవేక్షణలో, ప్రత్తిపాడు సీఐ బి. సూర్య అప్పారావు సూచనల మేరకు ఎస్ఐ లక్ష్మీకాంతం సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల్లో గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన ఎయిర్‌టెల్ టెక్నీషియన్ అమలకంటి సూరిబాబు, తుని మార్కండేయపేటకు చెందిన ఎయిర్‌టెల్ టెక్నీషియన్ చందం కనకదుర్గ పార్థసారథి, తుని గవరపేటకు చెందిన ఏటీసీ టెక్నీషియన్ అల్లవరపు వెంకటేశులు ఉన్నారు. వీరి వద్ద నుంచి బ్యాటరీలను కొనుగోలు చేసి విక్రయిస్తున్న తుని పట్టణానికి చెందిన పులి రామకృష్ణారెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి 67 బ్యాటరీలు, రూ. 3.75 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ ఏబీజీ తిలక్ మాట్లాడుతూ.. చోరీకి గురైన సెల్‌టవర్ బ్యాటరీల కేసులో నలుగురిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. నిందితులపై సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేసినట్లు చెప్పారు. క్రికెట్ బెట్టింగ్, జూదాలకు,





చెడు వ్యసనాలకు బానిసలైన నిందితులు తాము పనిచేస్తున్న సంస్థల్లోనే బ్యాటరీల చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని డీఎస్పీ తిలక్ హెచ్చరించారు. సెల్‌టవర్ల వద్ద అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, బ్యాటరీల చోరీలకు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. సెల్‌టవర్ బ్యాటరీల చోరీ కేసును ఛేదించడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సీఐ బి.సూర్య అప్పారావు, ఎస్సైలు లక్ష్మీకాంతం, శ్రీహరి బాబులను కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ అభినందించారు. పోలీసు బృందం సభ్యులకు నగదు రివార్డును డీఎస్పీ ఏబీజీ తిలక్ చేతుల మీదుగా అందించారు.

## నల్లగుట్టపల్లి హరిజనవాడలో గణేష్ నిమజ్జనంలో పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి



**రామాపురం సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నల్లగుట్టపల్లి గ్రామం లోని గణేష్ విగ్రహం వద్ద పూజలు చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి,ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విఘ్నేషుడు అందరినీ చల్లగా చూడాలని ఆయన దీవెనలు ప్రజలందరికీ ఉండాలని విఘ్నేశుని దయవల్ల వర్షాలు బాగా పడి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుని మనసారా ప్రార్థిస్తున్నా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రామాపురం మండల బిజెపి అధ్యక్షులు గంప సుబ్బరాయుడు మరియు చిన్నప్ప, గంగనాగయ్య,రాణా ప్రతాప్, వెంకటసుబ్బయ్య మరియు ఆ ఊరి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమం



**నందవరం సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని కొత్త కైరవాడి గ్రామంలో అంగన్వాడి కేంద్రం నందు 9వ జాతీయ పోషణ మాసం సందర్భంగా ఎమ్మిగనూరు సిడిపిఓ సఫర్నిసా బేగం,సూపర్వైజర్ గుణశేఖరమ్మ ఆదేశాల మేరకు గర్భిణీలకు,బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యత, సమతుల్య ఆహారం,రక్తహీనత నివారణ, పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై అంగన్వాడి కార్యకర్త టి శమంతకమణి అవగాహన కల్పించారు. బాలింతలకు,గర్భిణీలకు పండ్లు,గుడ్లు,ఆకుకూరలు,పప్పు ధాన్యాలతో కూడిన పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. పిల్లలకు ఎదుగుదలకు అవసరమైన పోషకాల గురించి తల్లులకు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు,బాలింతలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీ నందు గణపయ్యను దర్శించుకున్న మాజీ సర్పంచ్ నరసప్ప



**కౌతాళం, సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** వినాయక చవితి సందర్భంగా కౌతాళం మండల పరిధిలోని తోవి గ్రామంలో ఎస్సీ కాలనీ శ్రీ సిద్ధి వినాయక అంబేద్కర్ యూత్ ఏర్పాటు చేసిన గణనాథుడిని మాజీ సర్పంచ్ నరసప్ప శుక్రవారం రోజున దర్శించుకున్నారు. ముందుగా కమిటీ సభ్యులు గణపయ్యకు పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం వినాయక మండప నిర్వాహకులు మాజీ సర్పంచ్ నర్సప్పకు శాలువా కప్పి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట మాజీ ఉప సర్పంచ్ జయరాం, డీలర్ ఈరన్న, కల్లి ఈరన్న, గింజన్న గణనాథుడిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిద్ధి వినాయక అంబేద్కర్ మిత్ర మండలి కమిటీ శ్రీను స్వామి,బుజ్జన్న, రవి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనం



**ఎమ్మిగనూరు, సెప్టెంబరు 18 (ప్రజా జ్యోతి):** మాజీ కేంద్ర మంత్రి, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి 76వ జన్మదిన వేడుకలను శుక్రవారం ఎమ్మిగనూరు పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపం సమీపంలో కోట్ల అభిమానులు, టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు బి. నాగిరెడ్డి మాట్లాడుతూ కోట్ల కుటుంబానికి ఎమ్మిగనూరు నియోజకవర్గంతో విడదీయరాని అనుబంధం ఉందన్నారు. ఎల్ఎల్‌సీ ఆధునీకరణ, నాగలదిన్నె వద్ద తుంగభద్ర నదిపై వంతెన వంటి అభివృద్ధి పనులకు కోట్ల కృషి చేశారని కొనియాడారు. కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఆయురారోగ్యాలతో రాజకీయంగా మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆరవీటి సుధాకర్ శెట్టి, బనవాసి ఆదినారాయణ రెడ్డి, కదిరికోట ఆదెన్న, కమలనాబరెడ్డి, ముగతి వీరారెడ్డి, పి.బి. లింగన్న, శ్రీకాంత్ రెడ్డి, కందనాతి శ్రీనివాసులు తదితర టీడీపీ నాయకులు, కోట్ల అభిమానులు పాల్గొన్నారు.

# తోవిలో ఎస్సీ కాలనీ నందు ఘనంగా లడ్డు వేలం పాట








**రూ.30 వేలకు గణేష్ లడ్డు..**

**నరసప్ప కుమారుడు ఉసేని సొంతం చేసుకున్నాడు**

**కౌతాళం, సెప్టెంబర్ 18 ప్రజాజ్యోతి** కౌతాళం మండలం తోవి గ్రామంలో ఎస్సీ కాలనీ నందు శ్రీ సిద్ధి వినాయక అంబేద్కర్ యూత్ మిత్రమండలి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన గణేష్ లడ్డు వేలం పాట ఉత్సాహభరితంగా జరిగింది. వినాయకుని పూజా కార్యక్రమాల అనంతరం నిర్వహించిన ఈ వేలం పాటలో గ్రామస్థులు, భక్తులు ఆసక్తిగా పాల్గొన్నారు.లడ్డు వేలం పాట ప్రారంభం నుంచి గ్రామస్థుల్లో ఉత్సాహం కనిపించింది. లడ్డును దక్కించుకునేందుకు పలువురు పోటీపడగా వేలం పాట సందడిగా సాగింది.చివరకు గణేష్ లడ్డు రూ.30,000లకు నరసప్ప కుమారుడు ఉసేని సొంతం చేసుకున్నాడు లడ్డు వేలం పాట సందర్భంగా గ్రామస్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి ఉత్సాహాన్ని తీసుకొచ్చారు.వేలం పూర్తయ్యే వరకు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.గణేష్ లడ్డు రూ.30 వేలకు వేలం కావడం వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే కలశం,కడువ 9,000 రూపాయలకు గురునాథ్ భార్య బుజ్జమ్మ దక్కించుకున్నారు.వినాయక చవితి సందర్భంగా గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన కార్యక్రమాల్లో భాగంగా లడ్డు వేలం పాటను కూడా నిర్వహించారు. గ్రామస్థులు, యువత సమన్వయంతో కార్యక్రమం సజావుగా సాగింది. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు, గ్రామస్థులు గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. లడ్డు వేలం పాటలో ఉత్సాహంగా పాల్గొన్న గ్రామస్థులు, యువతకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు.దీంతో వినాయక చవితి వేడుకలు సందడిగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ శ్రీ సిద్ధి వినాయక అంబేద్కర్ యూత్ సభ్యులు శీను స్వామి,బుజ్జన్న,రవి, నాగరాజు,విజయ్, వీరేష్,ఉసెని, వీరేంద్ర,నరసింహ, వెంకటేష్,గణేష్, అజయ్, తిమ్మప్ప,అనిల్, శ్రీను, రంగస్వామి, శేఖర్,ఈరన్న,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై,కానిస్టేబుల్ పోస్టుల సంఖ్య పెంచాలి



**గోపవరం సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి న్యూస్....**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువత పై ఎమర్జెన్సీ తలపించే విధంగా నిర్బంధాన్ని విధించడాన్ని ఖండిస్తున్నామని తక్షణమే నిరుద్యోగుల పై నిర్బంధం ఆపి ఎస్సై,కానిస్టేబుల్ పోస్టుల సంఖ్య పెంచి వయోపరిమితి పెంచాలని డివై ఎఫ్ ఐ బద్వేల్ పట్టణ అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ కార్యదర్శి షరీఫ్ ఎస్ కే ఆదిల్ తెలిపారు. ఈరోజు బద్వేల్ భగత్ సింగ్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలలో రాష్ట్రంలో పోలీస్ ఉద్యోగాలు ఖాళీ పోస్టులును భర్తీ చేస్తామని చెప్పి ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి నిరుద్యోగ యువత తో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చారని అన్నారు.తీరా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను గాలికి వదిలేసారు అని విమర్శించారు.ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యోగుల పోస్టులు భర్తీ చెయ్యండి అడిగితే నిరుద్యోగుల పై భయభ్రాంతులకు గురి చేసే విధంగా కేసులు నమోదు చేస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో ఎమర్జెన్సీ నీ తలపించే విధంగా నిరుద్యోగుల పై నిర్బంధాన్ని విధిస్తున్నారని వారు అన్నారు.అసెంబ్లీ లో సాక్షాత్తు రాష్ట్ర హోం మంత్రి అనిత గారు పోలీసు శాఖ లో పది వేల పోస్టులు భర్తీ అవసరమని చెప్పారని తీరా జాబ్ క్యాలెండర్ లో రెండు వేల పోస్టులు మాత్రమే పోలీసు శాఖలో ఖాళీలు చూపెడుతున్నారని ఇవి ఏ మాత్రం సరిపోవని అన్నారు.ప్రతి ఏటా నిరుద్యోగు గా విద్యార్థులు వేళల్లో పేరిగిపోతున్నారు కానీ ప్రభుత్వాలు వదిలే పోస్టుల సంఖ్య మాత్రం పదులల్లో ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం ఒక్క డీఎస్సీ తప్ప ఇంకే పోస్టులు భర్తీ చేయలేదన్నారు.నిరుద్యోగులు కూడా వయో భారంతో తీవ్ర ఆవేదన చెందుతున్నారని అది ప్రభుత్వాలు పోస్టులు భర్తీ చేయకపోవడం తోనే అన్నారు.కావున వయో పరిమితి పెంచాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు యువత రోడ్లమీదకు రావాలని పోరాడాలని పిలుపునిచ్చి ఇప్పుడు హక్కుల కోసం ఉద్యోగాల కోసం పోరాడుతున్న యువత పై నిర్బంధాన్ని విధించడం దారుణం అన్నారు.చేతనైతే ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారు కోరారు.

# ఫ్రైడే డ్రై డే కార్యక్రమం

## కల్పనాయన చెరువు గ్రామంలో ఆకస్మిక తనిఖీలిరామచంద్రారెడ్డి

## మలేరియా, డెంగ్యూ నివారణపై ప్రజలకు అవగాహన!!!





**రామాపురం సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా రామాపురం పి హెచ్ సీ పరిధిలోని గ్రామంలోకల్ప నాయన చెరువు రామాపురం అన్నమయ్య జిల్లా మలేరియా అధికారి శ్రీ రామచంద్రారెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా కల్పనాయన చెరువు, ప్రాంతాలను సందర్శించి పరిసరాలను పరిశీలించారు. దోమల వృద్ధికి కారణమయ్యే నీటి నిల్వలు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం గ్రామ ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణ మరియు దోమల నియంత్రణపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీటి తొట్టెలు, డ్రమ్ములు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు తదితర వాటిలో నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి శుక్రవారం ఇంటి పరిసరాలను పరిశీలించి “డ్రై డే” పాటించడం ద్వారా దోమల వృద్ధిని అరికట్టవచ్చని, ప్రజలందరూ ఆరోగ్య శాఖ సిబ్బందికి సహకరించాలని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీ జయరామయ్య, డా. వినోద్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రేఖానాయక్, హెల్త్ సూపర్వైజర్ ఉమా ఆరోగ్య కార్యకర్తలు క్రిస్టాఫర్, ఎన్ కవిత జయ ఎల్. హెచ్. పి. జయశ్రీ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డేను తప్పనిసరిగా పాటించాలని ఆరోగ్య శాఖ అధికారులు కోరారు.

# రాయచోటిలో తాగునీటి సంక్షోభానికి శాశ్వత పరిష్కారం చూపాలి

: సీపీఐ

సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాళ్ల శ్రీనివాసులు




**రాయచోటి సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** రాయచోటి నియోజకవర్గంలోని పలు గ్రామాలు, హరిజనవాడలు, గిరిజన, బలహీనవర్గాల కాలనీల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చాలా ప్రాంతాల్లో బోర్లు ఎండిపోవడం, నీటి మట్టాలు తగ్గిపోవడం, పైప్‌లైన్ ద్వారా సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు గంటల తరబడి నీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.వేసవి కాలంలోనే కాకుండా ప్రస్తుతం కూడా కొన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య కొనసాగడం ఆందోళనకరమన్నారు. అధికారులు సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ట్యాంకర్ల ద్వారా తాత్కాలికంగా నీటి సరఫరా చేయడంతో పాటు, శాశ్వత తాగునీటి వనరులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వెలిగల్లు తదితర ప్రధాన నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించి రాయచోటి పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు నిరంతర తాగునీరు అందించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న నీటి సరఫరా పనులను వేగవంతం చేసి, పైప్‌లైన్లు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, బోర్లు తదితర మౌలిక వసతులను అవసరమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రజలకు తాగునీరు అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి లేకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి. లేనిపక్షంలో తాగునీటి సమస్యలపై సీపీఐ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సిద్దిగాళ్ల శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి చుక్క జగన్ బాబు, పి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కోట్ల 75వ జన్మదిన వేడుకలు

## ప్యాపిలి బస్టాండ్ సర్కిల్‌లో కేక్ కట్ చేసి సంబరాలు



**(ప్రజాజ్యోతి న్యూస్) ప్యాపిలి:సెప్టెంబర్ 17** డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్యాపిలి పట్టణంలోని బస్టాండ్ సర్కిల్‌లో టీడీపీ శ్రేణులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. సీనియర్ నాయకులు లక్కసాగరం లక్ష్మిరెడ్డి, ప్యాపిలి మండల టీడీపీ ఇన్‌చార్జ్ ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ముందుగా భారీ కేక్‌ను కట్ చేసి నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు కేక్ తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. డోన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి అని పేర్కొన్నారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ ఎంపీపీ తొప్పెల శ్రీనివాసులు, ఖాజా పీర్, రాజా నారాయణమూర్తి, బత్తుల రమేష్ రెడ్డి, అంకిరెడ్డి, మెట్టుపల్లె సుదర్శన్, కొంగణపల్లె మధు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్. కార్యకర్తల కుటుంబాలకు టీడీపీ ప్రమాద భీమా భరోసాగా..

## ఎమ్మెల్యే బివి...



**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 18(ప్రజా జ్యోతి ):** నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచే కార్యక్రమాల్లో భాగంగా ర్‌డబి గెస్ట్ హౌస్‌లో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్ ) చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా 32 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.18,76,000 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే గారు అందజేశారు. అలాగే ఇప్పటి వరకు సుమారు 425 బాధితులకు గాను రూ. 3 కోట్ల 27 లక్షలు అందించామన్నారు. అనారోగ్యం, వైద్య చికిత్స వంటి ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం ఎంతో తోడ్పాటుగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం టీడీపీ కార్యకర్తగా పనిచేసిన కమ్మరి వీరన్న ప్రమాదంలో మృతి చెందడంతో, ఆయన భార్య శ్రీమతి కమ్మరి వీరమ్మ గారికి రూ.5 లక్షల పార్టీ మెంబర్‌షిప్ క్లెయిమ్ మొత్తం బ్యాంకులో జమ అయినట్లు తెలిపే లేఖను ఎమ్మెల్యే గారు అందజేశారు.ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ప్రమాదాల్లో మృతి చెందిన 12 మంది టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.60 లక్షలు వారి నామినీల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగింది.పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను, వారి కుటుంబాలను టీడీపీ ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని ఎమ్మెల్యే గారు తెలిపారు. కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలుస్తూ, పేదలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శ్రీ నారా లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ పార్లమెంట్ నాయకులు, మండల, పట్టణ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కరువు నుంచి అన్నదాతలను కాపాడాలి

**–అన్నమయ్య జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి.**

**–ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి.**



**రాయచోటి సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** అకాల, వర్షాల లేమి తో పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో అన్నమయ్య జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం గాలివీడు మండలంలోని గోరాం చెరువు గ్రామం, పెద్దపల్లి పరిధిలో ఆయన పర్యటించి టమోటో, వేరుశనగ పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓ రైతు రెండు ఎకరాల్లో సాగు చేసిన వేరుశనగ పంట కాయకు గింజపట్టే సమయంలో నీరు అందక ఎండిపోతున్న పరిస్థితిని పరిశీలించారు. ఖరీఫ్ సీజన్‌పై ఆశతో అరకొరగా కురిసిన వర్షాలకు రైతులు పంటలు సాగుచేసినప్పటికి ఆ తర్వాత వర్షాలు లేకపోవడంతో బావులు, బోర్లలో నీరు అడుగంటిపోయిందని రైతులు రంగారెడ్డికి వివరించారు.మండలంలోని పలు ప్రాంతాల్లో టమోటా, వేరుశనగ, వరి తదితర పంటలు నీటి కొరతతో ఎండిపోతున్నాయని, మరికొన్ని పంటలు నేలకు ఒరిగే పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన రంగారెడ్డి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. పంటల సాగు కోసం రైతులు అప్పులుచేసి పెట్టుబడులుపెట్టినప్పటికి దిగుబడి లేకపోవడంతో పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదన్నారు. గిట్టుబాటు ధరలు లేకపోవడం, పంట నష్టాలు, అప్పుల భారం కారణంగా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.అన్నమయ్య జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి ప్రత్యేక కరువుప్యాకేజీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాభావం, ఇతర ప్రకృతి పరిస్థితుల వల్ల నష్టపోయిన పంటలను గుర్తించి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి, పంటల బీమా పరిహారం అందించాలని కోరారు. రైతులు తీసుకున్న రుణాలకు ఉపశమనం కల్పించడంతో పాటు తిరిగి పంటల సాగుకు కొత్త రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.రైతులను ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేలా చర్యలు తీసుకోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని రంగారెడ్డి అన్నారు. రైతుల పంట నష్టాలను వెంటనే అంచనా వేసి తగిన పరిహారం అందించాలని ఆయన కోరారు.

# శుక్రవారం సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి విశేష పూజలు





**చాగలమర్రి, సెప్టెంబర్ 18(ప్రజాజ్యోతి న్యూస్);** చాగలమర్రిలో శుక్రవారం సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు పుల్లేటికుర్తి రాధాకృష్ణ విశేష పూజలు జరిపించారు. మహిళలందరూ అమ్మవారి యందు లలిత సహస్రనామాలు పఠించారు.ఉభయదారులుగా కి.శే అమరావతి వెంకట కృష్ణయ్య ధర్మపత్ని సుబ్బలక్ష్మమ్మ కుమారుడు శివ ప్రసాద్ వల్లంకొండు సురేష్ ధర్మపత్ని సుహాసిని కుమారుడు వరుణ్ సందేశ్ చరణ్ తేజ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ, ధర్మకర్త వంకదార లక్ష్మణబాబు, కమిటీ సభ్యులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతీ ఒక్క కార్యకర్త సిద్ధం కావాలి

- నాయకులు , కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి
- కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి
- గత ప్రభుత్వానికి , కూటమి ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించాలి
- స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి
- మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం





**ఇచ్ఛాపురం , ప్రజాజ్యోతి న్యూస్:**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతీ ఒక్కరూ సిద్ధం కావాలని మాజీ స్పీకర్ , వైఎస్సార్సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు, శ్రీకాకుళం జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు తమ్మినేని సీతారాం అన్నారు. పట్టీ అధినేత ,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జిల్లాలో ఆయన విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం నాడు ఇచ్ఛాపురం నియోజకవర్గంలో నియోజకవర్గ ఇంచార్జి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ స్థాయి పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. వైఎస్సార్సీపీ పార్టీ శ్రేణులంతా కలిసి కట్టుగా పనిచేసి గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీ పటిష్ఠతను మరింత విస్తృతం చేయాలన్నారు.పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ఇప్పటి నుండే క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలతో మమేకం కావాలని సూచించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లాలని సూచించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గత వైకాపా ప్రభుత్వ పాలనకు ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించాలన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల వల్ల ప్రజలు ఎంతగానో లబ్ది పొందారని నేడు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలతోనే బుద్ధి చెప్పేందుకు ప్రతీ ఒక్క వైసీపీ కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షు లు ధర్మాన కృష్ణదాస్ ,మాజీ మంత్రి ధర్మాన ప్రసాద్,జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ ఎమ్మెల్సీ నర్తు రామారావు, ,బొడ్డేపల్లి పద్మజ వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భాగస్వామ్యం తోనే హెచ్ ఐ వి/ ఎయిడ్స్ నిర్మూలన సాధ్యం



**రాయచోటి సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటి నందు సి ఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల నందు ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (ఏపిశాక్స్) సలహా ఆదేశాల మేరకు పి.సి.ఎస్.ఎస్.--టి.ఐ. ఎన్జీవో ఆధ్వర్యంలో విద్యార్థినులకు హెచ్ ఐ వి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ ఐ వి/ ఎయిడ్స్ ఎలా వ్యాపిస్తుంది, ఎలా వ్యాపించదు, వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలను వివరించారు. పి సి ఎస్ ఎస్ ప్రాజెక్ట్ ఓఆర్ డబ్ల్యూ షేక్ నిగ్మా మాట్లాడుతూ హెచ్ ఐ వి/ఎయిడ్స్ తో పాటు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులు (ఎస్ టి ఐ), వాటి నివారణ, కండోమ్ ఉపయోగం, హెచ్ ఐ వి (ప్రివెన్షన్ అండ్ కంట్రోల్) యాక్ట్, 2017, ఏఆర్ టి మందులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సేవలు మరియు టోల్‌ఫ్రీ నంబర్ 1097 తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్ ఐ వి పై సరైన అవగాహన కలిగి, అపోహలు మరియు వివక్షను దూరం చేయడంలో యువత ముందుండాలని అన్నారు. అలాగే హెచ్ ఐ వి నివారణ కార్యక్రమాల్లో 95-95-95 లక్ష్యాల ప్రాధాన్యతను వివరించారు. హెచ్ ఐ వి తో జీవిస్తున్న వారిలో 95 శాతం మందికి తమ హెచ్ ఐ వి స్థితి గురించి అవగాహన కల్పించడం, హెచ్ ఐ వి పాజిటివ్‌గా గుర్తించబడిన వారిలో 95 శాతం మందికి చికిత్స అందించడం, చికిత్స పొందుతున్న వారిలో 95 శాతం మందిలో వైరల్ లోడ్ నియంత్రణ సాధించే దిశగా ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పి సి ఎస్ ఎస్ ప్రాజెక్ట్ ఓఆర్డబ్ల్యూ షేక్ నిగ్మా పిఈ శివరాణి పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# బీసీల చైతన్యమే లక్ష్యం

**- సునీత**

**34% రిజర్వేషన్ కు మంత్రివర్గ ఆమోదం పట్ల హర్షం**




**రాయచోటి, సెప్టెంబర్ 18:** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కూటమి ప్రభుత్వం మంత్రివర్గంలో ఆమోదం తెలపడాన్ని స్వాగతిస్తూ రాయచోటి పట్టణంలో గురువారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించారు.బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీసీ వర్గాల నుండి విశేష స్పందన లభించింది.ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది టి. ఈశ్వర్ మాట్లాడుతూ, జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం కల్పించడం వారి జన్మహక్కు అని, రిజర్వేషన్లను యాచించాల్సిన అవసరం లేదని అన్నారు. ఇది రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు.బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సునీత మాట్లాడుతూ, బీసీలు ఐక్యంగా పోరాడితేనే హక్కులు సాధించుకోగలమనే చైతన్యం ఇప్పుడిప్పుడే బీసీలలో వస్తోందని అన్నారు. బీసీల చైతన్యమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ఏపీ వడ్డెర విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ కె. జీవానందం మాట్లాడుతూ, బీసీ రక్షణ చట్టం అమలుతో పాటు, బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి హామీని త్వరగా నెరవేర్చాలని కోరారు. గాండ్ల కార్పొరేషన్ మాజీ రాష్ట్ర డైరెక్టర్ మల్లూరు రెడ్డివర ప్రసాద్ మాట్లాడుతూ, తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నప్పుడు, ఆంధ్రప్రదేశ్ లో 34 శాతం రిజర్వేషన్లకు న్యాయపరమైన అడ్డంకులు ఎందుకు రావాలని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రజక సంఘం అధ్యక్షుడు రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర, వడ్డెర సంఘం నాయకులు వి.వి. రమణ, తొగటవీర క్షత్రియ సంఘం నాయకుడు పల్లా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నందవరం జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల పారిశ్రామిక సందర్శన



**నందవరం, సెప్టెంబరు 19 (ప్రజా జ్యోతి):** నందవరం జడ్పీహెచ్ఎస్ స్కూల్ చెందిన ఐటీ ఒకేషనల్ విద్యార్థులు ఎమ్మిగనూరు సమీపంలోని సెయింట్ జాన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ అండ్ టెక్నాలజీని గురువారం సందర్శించారు. ప్రధానోపాధ్యాయులు రామకృష్ణమరాజు, ఐటీ ఒకేషనల్ ట్రైనర్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఈ పారిశ్రామిక సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కంప్యూటర్ నెట్వర్కింగ్, సాఫ్ట్వేర్ కోడింగ్, హార్డ్వేర్ పరికరాలు, డిజిటల్ టెక్నాలజీపై కాలేజీ ఐటీ విభాగం అధ్యాపకులు ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐటీ విభాగాధిపతి పి. వీరేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నందలూరులో వినూత్నంగా వినాయక చవితి వేడుకలు

**రైతు బాంధవుడిగా దర్శనమిస్తున్న 'బొజ్జ గణపయ్య'**



**నందలూరు సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** నందలూరు మండల కేంద్రంలోని బ్రాహ్మణ వీధిలో డీజే గణేష్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు అత్యంత అంగారంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది డీజే గణేష్ కమిటీ కుర్రాళ్ళు ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని ప్రతిమ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

**రైతు రూపంలో సరికొత్త అవతారం:**

ఉమ్మడి కడప జిల్లాలోనే మునుపెన్నడూ లేని విధంగా, బొజ్జ గణపయ్య ఎద్దుల బండి తోలుతున్న రైతు రూపంలో సరికొత్తగా దర్శనమిస్తున్నాడు. రైతు బాంధవుడిగా, నేల వైపు కరుణతో చూస్తూ భక్తులను అనుగ్రహిస్తున్న ఈ స్వామివారి రూపాన్ని చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ"మా కడప సీమ కష్టాలన్నీ తీరి, వర్షాలు బాగా కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని ఆ గణనాథుడిని ప్రార్థిస్తూ ఈ రూపాన్ని రూపొందించాం" అని తెలిపారు.

**పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు:**

పండుగ సందర్భంగా బ్రాహ్మణ వీధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను శ్రద్ధాభక్తులతో నిర్వహించారు. ఈ పూజల్లో స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు,ఆనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది.వినూత్నంగా ఉన్న ఈ ఎద్దుల బండిని తోలుతు వుండే ఈ గణపతి విగ్రహంతో ఫోటోలు, సెల్ఫీలు దిగేందుకు భక్తులు, యువకులు పోటీ పడ్డారు. వేడుకల్లో భాగంగా కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు

# ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రజానేత రాజగోపాల్ రెడ్డి

**రామాపురం మండలం గొల్లపల్లెలో ఘనంగా 13వ వర్ధంతి కార్యక్రమం**

**నివాళులర్పించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, హిందూపురం పరిశీలకులు రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి**




**రామాపురం సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** దివంగత మాజీ మంత్రి రెడ్డెప్పగారి రాజగోపాల్ రెడ్డి ప్రజల కోసం అంకితభావంతో సేవలందించి, ప్రజల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్న ప్రజానేతగా నిలిచిపోయారని వైఎస్ఆర్ సిపిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, హిందూపురం పరిశీలకులు రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.రాజగోపాల్ రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా రామాపురం మండలం హసనాపురం గ్రామంలోని గొల్లపల్లెలో వైఎస్ఆర్ సిపి నాయకులు కొవ్వూరి ఈశ్వర్ రెడ్డి,పప్పిరెడ్డి అమర నాథరెడ్డి మరియు గ్రామ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం రాజగోపాల్ రెడ్డి విశేషంగా కృషి చేశారని గుర్తుచేశారు. అహింసావాదిగా, ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా ప్రజలకు సేవలందించిన రాజగోపాల్ రెడ్డి రాయచోటి ప్రాంత అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారని తెలిపారు. ముఖ్యంగా వెలిగల్లు తదితర ప్రాజెక్టుల రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.పదవులు, రాజకీయ హోదాలకంటే ప్రజాసేవకే ప్రాధాన్యతనిస్తూ పనిచేసిన రాజగోపాల్ రెడ్డి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వారు కొనియాడారు. ఆయన భౌతికంగా దూరమైనా ప్రజల కోసం చేసిన సేవలు, అభివృద్ధి కోసం సాగించిన కృషి ప్రజల జ్ఞాపకాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు

## ప్రజా సంక్షేమం, పర్యావరణ పరిరక్షణతో పాటు

# గణేష్ ఉత్సవాల భద్రతకు ప్రాధాన్యత

**కరీంనగర్** వీణవంక ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, తెలిపారు.వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవం, ఉచిత కంటి వైద్య శిబిరం, వీణవంక పోలీస్ స్టేషన్‌లో చిల్డ్రన్ పార్కు ప్రారంభోత్సవం కార్యక్రమాల్లో సీపీ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.స్థానిక ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సీపీ ప్రారంభించి, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్కును ప్రారంభించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే పిల్లలు, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ఇటువంటి సౌకర్యాలు ఉపయోగపడతాయని తెలిపారు.గణేష్ మండపాల వద్ద భద్రతా చర్యలు:అనంతరం కోర్కల్ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లోని పలు గణేష్ మండపాలను సీపీ సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. మండపాల వద్ద విద్యుత్, ఫైర్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులకు సూచించారు. నిమజ్జనం సందర్భంగా భక్తులు అప్రమత్తంగా ఉండాలని, పోలీసుల సూచనలు పాటిస్తూ ప్రశాంతంగా ఉత్సవాలను నిర్వహించాలని తెలిపారు.నిమజ్జన ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ భద్రత, బారికేడింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు అధికారులకు సూచించారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని సీపీ కోరారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ మాధవి, జమ్మికుంట రూరల్ ఇన్‌స్పెక్టర్ వెంకటి, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి, ఇతర పోలీసు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రామాపురంలో సబ్సిడీ ఉలవలు పంపిణీ చేసిన మాజీ మార్కెట్ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి



**రామాపురం సెప్టెంబర్ 18 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నల్లగుట్టపల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రాల్లో అర్హులైన రైతులకు ప్రభుత్వం అందించిన సబ్సిడీ ఉలవలను టీడీపీ మండల నాయకుడు మద్దిరేవుల రమేష్ రెడ్డి పంపిణీ చేశారు. తక్కువ ధరకే నాణ్యమైన ఉలవలను ప్రభుత్వం రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చిందని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలోని రైతు భరోసా కేంద్రాల్లో సబ్సిడీ ఉలవలు అందుబాటులో ఉన్నాయని, అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గంప సుబ్బరాయుడు యంఎల్ వెంకట్రాంరెడ్డి అయోధ్య పురం ప్రతాప్ రెడ్డి, సూరం శివారెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వన్ వే తో చిక్కుల్లేకుండా సాగుతున్న ట్రాఫిక్

**హైదరాబాద్ :** కేబీఆర్ పార్క్ చుట్టూ ప్రతిపాదించిన ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణ ప్రణాళిక మారింది. ఇటీవల ప్రవేశపెట్టిన 'వన్‌వే' విధానం ట్రాఫిక్ సమస్యను చాలావరకు పరిష్కరించడంతో, రూ.1090 కోట్ల విలువైన బహుళ ప్రాజెక్టులను రద్దు చేయాలని అధికారులు భావిస్తున్నారు. వాటి స్థానంలో పంజాగుట్ట నాగార్జున సర్కిల్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు ఒకే భారీ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని ప్రతిపాదించారు.గతంలో కేబీఆర్ పార్క్ చుట్టూ ఉన్న ఏడు జంక్షన్ల వద్ద సిగ్నళ్ల కారణంగా వాహనదారులు నిమిషాల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. అయితే, నిర్మాణ పనుల కోసం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన వన్‌వే విధానం ఊహించని ఫలితాలనిచ్చింది. ప్రస్తుతం వాహనాలు ఎక్కడా ఆగకుండా సాఫీగా ప్రయాణిస్తున్నాయి. దీంతో, వేల కోట్లు ఖర్చు చేసి బహుళ ప్రాజెక్టులు చేపట్టడం అనవసరమని అధికారులు ఒక నిర్ణయానికి వచ్చారు.కొత్త ప్రణాళిక ప్రకారం, పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు సుమారు 4 కిలోమీటర్ల పొడవునా ఆరు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తారు. దీనివల్ల ఐటీ కారిడార్ నుంచి పంజాగుట్ట, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వైపు వెళ్లే వాహనదారులు సిగ్నల్ చిక్కులు లేకుండా నేరుగా ప్రయాణించవచ్చు. ఈ కొత్త ప్రతిపాదనతో ప్రభుత్వానికి భూసేకరణ, నిర్మాణ వ్యయం రూపంలో రూ.1000 కోట్లకు పైగా ఆదా కానుంది. పాత ప్లాన్ ప్రకారం 237 ఆస్తులను సేకరించాల్సి ఉండగా, కొత్త కారిడార్‌తో ఆ భారం గణనీయంగా తగ్గనుంది.ప్రస్తుతం విజయవంతంగా నడుస్తున్న కేబీఆర్ పార్క్ చుట్టూ వన్‌వే విధానం యథాతథంగా కొనసాగుతుంది. ఇప్పటికే పనులు మొదలుపెట్టిన చోట్ల వాటిని నిలిపివేసి, రోడ్లను పునరుద్ధరించనున్నారు. ఈ నూతన ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదనపై ప్రభుత్వం నుంచి తుది ఆమోదం లభించాల్సి ఉంది.

## తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు..

**ఓటర్ల జాబితా షెడ్యూల్ విడుదల**

**హైదరాబాద్ :** తెలంగాణలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ స్థానాలకు ఓటర్ల నమోదు ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానుంది.ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, సెప్టెంబర్ 20న ఓటర్ల నమోదుకు సంబంధించి పబ్లిక్ నోటీసు జారీ చేయనున్నారు. అప్పటి నుంచి నవంబర్ 6 వరకు అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. ఈ జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణకు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు గడువు ఉంటుంది. వీటిని పరిష్కరించిన అనంతరం, డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఒక కీలక విషయాన్ని స్పష్టం చేశారు. గతంలో పట్టభద్రుల ఓటరుగా పేరు నమోదు చేసుకున్న వారు కూడా తప్పనిసరిగా తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పాత ఓటు రద్దవుతుందని, కొత్త జాబితాలో పేరు నమోదైతేనే ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందని వివరించారు.ప్రస్తుతం ఈ రెండు స్థానాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీలు వాణీదేవి, తీన్మార్ మల్లన్నల పదవీకాలం వచ్చే ఏడాది మార్చి నెలతో ముగియనుంది.

# ఐడీఎల్ చెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్


**ఆంజనేయనగర్ రహదారిలో అడ్డంకులపై ఆరా**

**గణేష్ నిమజ్జన ఏర్పాట్లను వివరించిన అధికారులు**

**హైదరాబాద్ :** కూకట్‌పల్లిలోని ఐడీఎల్ చెరువు అభివృద్ధి జరుగుతున్న నేపథ్యంలో గణేష్ నిమజ్జనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చేసిన ఏర్పాట్లను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు శుక్రవారం పరిశీలించారు. ఎత్తైన విగ్రహాలు నిమజ్జనం అయ్యేలా 25 అడుగులకు పైగా చెరువు లోతును పెంచారు. వేలాదిగా తరలివచ్చిన విగ్రహాలను ఐడీఎల్ చెరువులోకి చేరేలా ప్రధాన రహదారి వైపు ఏర్పాట్లు చేసిన భారీ క్రేన్లను కూడా హైడ్రా కమిషనర్ సంబంధిత శాఖల అధికారులతో కలసి పరిశీలించారు. నిమజ్జనం జరుగుతుండగానే చెరువులో వేసిన విగ్రహాలను తొలగించేందుకు చేసిన ఏర్పాట్లను హైడ్రా కమిషనర్‌కు అధికారులు వివరించారు. చెరువు అభివృద్ధి పనులు జరుగుతున్న పరిస్థితుల్లో నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను గతంలో హైడ్రా కమిషనర్ ఆదేశించారు. ఆ మేరకు జరిగిన ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 25 అడుగులకు పైగా ప్రధాన రహదారిని ఆనుకుని ఐడీఎల్ చెరువులో పూడిక తీసి నీటితో నింపడం పట్ల సంతృప్తి చెందారు. నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా సంబంధిత అధికారులతో నిరంతరం పర్యవేక్షించాలని.. సమన్వయంతో పని చేయాలని హైడ్రా అధికారులను కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు.

**ఆంజనేయ నగర్ రహదారి ఆటంకాలపై ఆరా..**

ఐడీఎల్ చెరువు సందర్శన అనంతరం ఆ పక్కనే ఉన్న ఆంజనేయనగర్ రహదారి ఆటంకాలపై ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదును హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆంజనేయనగర్ మీదుగా నిర్మాణంలో ఉన్న వైట్‌వాటర్ అపార్టుమెంట్స్ పక్కనుంచి 100 అడుగుల రహదారి ఉండగా.. దానిపై ఆటంకాలు సృష్టించడంపై స్థానికులు హైడ్రా కమిషనర్‌కు కలిసి ఫిర్యాదు చేశారు. ఆంజనేయనగర్ నుంచి ఈ దారిలో సులభంగా కూకట్‌పల్లి రోడ్డుకు చేరుకునే వెసులుబాటున్నా.. రహదారి ఆక్రమణలకు గురి కావడంతో ఇబ్బందులు పడాల్సి వస్తోందని పేర్కొన్నారు. హైటెన్షన్ వైర్లు కూడా పై నుంచి వెళ్తుండడంతో రహదారిపై ఎవరూ ఆటంకాలు సృష్టించవద్దని.. ఆక్రమణలు తొలగించి రహదారిని పునరుద్ధరించాలని హైడ్రా కమిషనర్ అధికారులును ఆదేశించారు. హైటెన్షన్ వైర్ల కింద ప్రధాన రహదారిని ఆక్రమించి బస్సుల పార్కింగ్ వినియోగించడంపై హైడ్రా కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తి వివరాల్లోకి వెళ్లి రహదారిని పునరుద్ధరించాలని ఇదే రహదారికి ఆనుకుని ఉన్న పార్కు స్థలాలను కూడా కాపాడాలని హైడ్రా కమిషనర్ అధికారులను ఆదేశించారు. హైడ్రా అదనపు కమిషనర్ డి. ఆనంద్‌కుమార్ ఏసీపీ పి. తిరుమల్ రు హైడ్రా కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలనలో ఉన్నారు.



## ఫాస్ట్ ట్రాక్ లో 22-ఏ పరిష్కారం

**ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు**

**118 జీవో ప్రకారం 19నుంచి రెగ్యులరైజేషన్**

**అసెంబ్లీలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**హైదరాబాద్:-** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసన సభలో చేసిన ప్రకటనకు అనుగుణంగా 22-ఏ కు సంబంధించిన అన్ని అంశాలను ఫాస్ట్ ట్రాక్ లో పరిష్కరించడానికి ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు శుక్రవారం నాడు శాసనసభలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. ఇందుకు సంబంధించి జీ.ఓ.ఆర్.టి నెం. 564 ను , జారీచేసినట్లు తెలిపారు. ఈ కమిటీకి చైర్మన్ గా సిసిఎల్ఎ డి.ఎస్. లోకేష్ కుమార్ వ్యవహరిస్తారు. లా సెక్రటరీ, పాపి రెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, ఐ.జీ. రాజీవ్ గాంధీ హనుమంతు సభ్యులుగా ఉంటారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులుగా ఆనాడు ఎల్ బి నగర్ నియోజకవర్గంలోని పలు కాలనీల్లో ఉన్న రెగ్యులరైజేషన్ సమస్యను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీ మేరకు రంగారెడ్డి జిల్లాలోని ఎల్.బి. నగర్ నియోజకవర్గంలో 118 జీ.ఓ. ప్రకారం 9,700 ప్లాట్ల రేగ్యులరైజేషన్ కు సంబంధించిన మెమోను శుక్రవారం నాడు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ జీ.ఓ. ప్రకారం ఆ ప్రాంతంలో రేపటి నుంచి రెగ్యులరైజేషన్ ప్రక్రియ ప్రారంభిస్తున్నా మని, ఇది నిరంతర ప్రక్రియ. ఈ సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. దశాబ్దాల కాలంగా అక్కడ ప్లాట్లు తీసుకొని ఇండ్ల నిర్మాణం చేసుకొని నివాసం ఉంటున్న ఇండ్ల యజమానులు 118 జీ.ఓ. ప్రకారం స్థానిక అధికారులను సంప్రదించి నిబంధనల ప్రకారం రెగ్యులరైజ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేసారుసింగరేణి ప్రాంతంలో ఇండ్ల స్థలాల రెగ్యులరైజేషన్‌కు సంబంధించి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జీవో 76ను జారీ చేశారని ఆ జీవోను అనుసరించి శనివారం నాడు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కగారి ఆధ్వర్యంలో సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి రెగ్యులరైజేషన్ ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు.అలాగే రెవెన్యూ రికార్డులలో 22ఎలో ఉండి హెచ్ఎండిఎ ,డిటిసిపి,జిహెచ్ఎంసీ అనుమతులతో లేఅవుట్లు వేసిన ప్రాంతాలను 22ఎ నుంచి తొలగించే విషయంలో ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిశాసనసభలో ప్రకటించిన 10-12 అంశాలపై నెలరోజుల వ్యవధిలోనే నిర్ణయం తీసుకొని 22ఎ దరఖాస్తుదారులకు ఉపశమనం కల్పిస్తామని సభలో ప్రకటించారు.

# సూటిగా సుత్తి లేకుండా కేసీఆర్ టార్గెట్

**హైదరాబాద్ :** తెలంగాణ శాసనసభ వేదికగా నిషేధిత భూముల జాబితా, ధరణి పోర్టల్ నిర్వహణపై జరిగిన చర్చ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ప్రాధాన్యత సంతరించుకుంది. గత కొన్నివారాలుగా 22ం జాబితాలో ప్రైవేట్ భూములు చిక్కుకున్నాయంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు చేసిన ఆరోపణలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అధికారిక రికార్డులతో సుదీర్ఘమైన వివరణ ఇచ్చారు. ఈ క్రమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి చెందిన భూకమతాలు, ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిసరాల్లోని సర్వే నంబర్ల వివరాలను బహిర్గతం చేయడం ద్వారా ప్రతిపక్షం లేవనెత్తిన విమర్శనాత్మక అస్త్రాన్ని ప్రభుత్వం వ్యూహాత్మకంగా తిప్పికొట్టే ప్రయత్నం చేసింది.సీఎం రేవంత్ రెడ్డి సభలో సమర్పించిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా మార్కూక్ మండల పరిధిలో కేసీఆర్ కుటుంబ సభ్యులు , బంధువుల పేరిట అధికారికంగా సుమారు 440 ఎకరాల భూకమతాలు రికార్డుల్లో ఉన్నట్లు తెలిపారు. కేసీఆర్ పేరిట 67 ఎకరాలు, కేటీఆర్ దంపతులు , వారి కుమారుడి పేరిట 123 ఎకరాలు, హరీశ్ రావు కుటుంబం పేరిట 29.5 ఎకరాలు, మరియు మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ రావు కుటుంబం పేరిట 79 ఎకరాల భూములు ఉన్నట్లు వెల్లడించారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ కాంపౌండ్ పరిధిలో , దాని చుట్టుపక్కల విస్తరించి ఉన్న ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూముల కేటాయింపులపై 30 రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని సిద్దిపేట కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఆదేశిస్తూ, నివేదిక ఆధారంగా ఆక్రమిత ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని అర్హులైన దళితులకు పంపిణీ చేస్తామని సీఎం ప్రకటించారు.ఈ దాడి వెనుక కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా రాజకీయ, చట్టపరమైన ప్రణాళికతో ముందడుగు వేసినట్లు కనిపిస్తోంది. ధరణి పోర్టల్ అమలులోకి వచ్చాక భూ క్రమబద్ధీకరణ విధానాలు, రికార్డుల సవరణల పేరిట గత ప్రభుత్వ పెద్దలు లబ్ధి పొందారనే ఆరోపణలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం కాంగ్రెస్ ముఖ్య ఉద్దేశం. అదే సమయంలో, రాష్ట్రంలో 1 కోటి ఎకరాలు 22ం నిషేధిత జాబితాలో ఉందన్న ప్రతిపక్షాల వ్యాఖ్యలను సీఎం ఖండిం చారు. అడవులు, అసైన్డ్ భూములు, ప్రభుత్వ స్థలాలు, చెరువు లు కలిపి మొత్తం 1.01 కోట్ల ఎకరాలు శాశ్వత నిషేధిత కేటగిరీలో ఉంటాయని, పౌరుల మధ్య వివాదంలో ఉన్న ప్రైవేట్ భూమి కేవలం 3.05 లక్షల ఎకరాలు మాత్రమేనని సీఎం స్పష్టత ఇచ్చారు.ఈ విమర్శలపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా స్పందిస్తున్నాయి. కేసీఆర్ కుటుంబం వద్ద ఉన్న భూ ములన్నీ దశాబ్దాల క్రితం చట్టబద్ధంగా కొనుగోలు చేసిన వేనని, వ్యవసాయ అవసరాల కోసమే వాటిని ఉపయోగిస్తున్నా మని ఆ పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. తమపై వస్తున్న ఆరోపణలు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తమ పరిపాలనా లోపాలను, 22ం డిజిటలైజేషన్ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవ డానికి చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్ అని బీఆర్ఎస్ ప్రతిదాడికి దిగింది. నిబంధనలకు విరుద్ధంగా భూసేకరణ జరిగిందని నిరూపిస్తే ఎలాంటి చర్యలకైనా సిద్ధమేనని ప్రతిపక్ష నేతలు సవాల్ విసురుతున్నారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ భూముల తనిఖీకి విచారణ బృందాన్ని ప్రకటించడం, సేకరించిన ప్రభు త్వ భూములను దళిత రైతులకు కేటాయిస్తామని ప్రకటిం చడం కాంగ్రెస్ పార్టీకి సామాజికంగా కలిసివచ్చే అంశం. అసైన్డ్ భూముల రక్షణ మరియు దళిత హక్కుల అంశాన్ని ఎత్తుకోవడం ద్వారా బీఆర్ఎస్‌కు డిఫెన్సివ్ వాతావరణాన్ని సృష్టించవచ్చని అధికార పక్షం ఆశిస్తోంది. అంతిమంగా చూస్తే, 22ం వివాదం కాస్తా తెలంగాణలో వ్యక్తిగత ఆస్తులు - భూముల విచారణ రణరంగానికి దారితీసింది. 30 రోజుల్లో సిద్దిపేట రెవెన్యూ అధికారులు ఇచ్చే విచారణ నివేదిక రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి మలుపులు తిప్పుతుందో, మరియు ఈ విచారణ ఎంతవరకు చట్టబద్ధంగా ముందుకు సాగుతుందో వేచి చూడాల్సి ఉంది.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,